

1875 — 1914

అపరశంకరుడు

# శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులు

**VEDANTA DHARMA MANJARI. 1901 AD.** **( VIDYARDHA VIDYOTHAM)**

**AUTHOR : - BELLAMKONDA RAMA RAYA KAVINDRULU.(1875 – 1914)**

**ORIGINAL:- SANSKRIT.**

**TELUGU :-SRI. DHARMAPURI SESHA GIRI SARMA.(12-10-1951)**

**FIRST PRINT :- 1951.**

**COPIES :- 1000.**



**CONTACT : -**

**BELLAMKONDA RAMA RAYA KAVINDRULA TRUST.**

**SRI NILAYAM**

**D.NO:- 12-8-5/5**

**PRAKASHA NAGAR**

**NARASARAO PET -522 601.**

**GUNTUR DISTRICT**

**ANDHRAPRADESH.INDIA.**

**Ph.No's :- (+91) 9700311109 AND (+91) 9866400133.**

శ్రీ హయగ్రీవాయ నమః

# విద్యార్థ విద్యోతః

1. ధర్మార్థకామమోక్షా ఇతి చత్వారః పురుషార్థాః. పురుషైరర్థ్యన్తే ప్రార్థ్యన్తే సుఖాయ దుఃఖమోక్షాయ చేతి పురుషార్థా ఏతే. పురి శరీరే శేరత ఇతిపురుషా జీవాః. అన్తఃకరణోపహితాః మాయోపహితస్యేశ్వరస్యాంశా మహాకాశస్యేవ ఘటాకాశాః.

---

శ్రీ హయగ్రీవాయ నమః

# విద్యార్థ విద్యోతము

1. 'ధర్మము–అర్థము–కామము–మోక్షము' అనినాల్గు పురుషార్థములు గలవు. 'సుఖప్రాప్తిని, దుఃఖవిముక్తిని బడయ గోరి పురుషులీ నాల్గింటిని ప్రార్థింతురు గాన వీనికి బురుషార్థములను పేరు చెల్లుచున్నది. పురుషులః — జీవులః. పుః మనగా శరీరము. పురమున శయనించువారు గాన అనగా దేహములో నివసించు వారుగాన జీవులు పురుషులని పిలువబడు

2. ఏతేషాం చతుర్ణామపి పురుషార్థానాం సాధనం విద్యా. న హి విద్యావిహీనః కమపి పురుషార్థం సాధయితుం శక్నోతి. 'అర్థీ సమర్థో విద్వాన్ జాతపుత్రః కృష్ణకేశోఽగ్నీనాదధీ' తేత్యాదిశ్రుతేర్జ్యోతిష్టోమాదిధర్మానుష్ఠానం విద్యాసాధ్యమ్, అర్థఞ్చ విద్యావానేవ సమ్పాదయతి, కామశాస్త్రాదివిదేవ కామమ్, ఉపనిషదాదివిద్యావానేవ మోక్షమితి.

3. నను—"తమేవ విదిత్వాఽతిమృత్యుమేతి నాన్యః పన్థా విద్యతేఽయనాయ, తం త్వౌపనిషదం పురుషంపృచ్ఛా

---

చున్నారు. అంతఃకరణము వీరి నివాసమునకు ముఖ్యమగు నాధారము. ఒక్కయాకాశము ఘటమునందు మఠమునందు ప్రవేశించుటచే ఘటాకాశము మఠాకాశమునని యెట్టుల పిలువబడుచున్నదో అట్టుల చైతన్యమొక్కటియే మాయయందు ప్రతిఫలించుటచే నీశ్వరుడనియు, అవిద్యయందు ప్రవేశించి జీవుడనియు వ్యవహరింప బడుచున్నది.

2. పై దెల్పిన నాల్గు పురుషార్థములను సాధించునది విద్య. విద్యలేనివాడొక్క పురుషార్థమునుగూడ సాధింపజాలడు. 'అర్థీసమర్థో విద్వాన్ జాతపుత్రః కృష్ణకేశోఽగ్నీనాదధీత' అను వేదవాక్యము అగ్న్యాధానము చేయగోరు పురుషుని యోగ్యతల దెల్పుచున్నది. ద్రవ్యముగలవాడు

మి" ఇత్యాదిశాస్త్రైరస్తు మోక్షసాధనత్వ ముపనిషద్వి ద్యాయాః. అన్యే త్రయస్తు విద్యావిహీనైరపి సమ్పాద్యన్త ఇతి న విద్యాయా ధర్మాదిత్రయసాధనత్వమితి చేన్నైవమ్.

4. యద్యప్యవిద్వాంసశ్శూద్రాదయోఽపి వాపీకూప తటాకారామాలయ నిర్మాణాదినా ధర్మం సమ్పాదయన్తి, కృషివాణిజ్యాదినా చార్థమ్, శరీరేన్ద్రియపాటవేన కామమ్-తథాపి—'అనేన కర్మణామున ధర్మః స్వర్గాదిహేతుర్భవిష్య తి. ప్రాచీనైర్బహుభిశ్చ సద్భిరయమనుష్ఠితో ధర్మః, మయాపితదనుయాయినావశ్య మిద మనుష్ఠేయమ్, విద్వాం

---

వృథ కాయుడు వేదార్థమెరిగినవాడు పుత్రవంతుడు యువకు డునగు వాడు యజ్ఞముచేయవలెనని దానియర్థము. ఈ యోగ్యతలు విద్యపై నాధారపడి యున్నవి. ఎట్లన—జ్యోతిష్టో మాదియజ్ఞము లాచరింపవలెనన్నతద్విషయమైనజ్ఞానమావశ్య కము. అందుకై విద్యకావలెను. యజ్ఞమును నెరవేర్చుటకు గావలసిన ధనమునుగూడ విద్యావంతు డార్జించును. కామ శాస్త్రజ్ఞానము గలవాడు కామ మనుభవించును. వేదాన్త విజ్ఞానము గలవాడే మోక్షసామ్రాజ్యము నధిగమించును.

ప్ర:- 3. ఆత్మతత్త్వమును గుర్తించినవాడు మృత్యు వు నతిక్రమించుననియు, మోక్షమునకు వేఱొకమార్గము లేదనియు ఆత్మపదార్థ ముపనిషన్మాత్రవేద్యమనియు వేదము

శ్చాయం బ్రాహ్మణో మామిదం సత్కర్తుం కుర్వితిచోదయతి, వర్ణానాం బ్రాహ్మణో గురురితి హి పురాణేషు శ్రూయతే' ఇత్యాదివిద్యావన్త ఏవ శూద్రాదయః కుర్వన్తి ధర్మకార్యాణి.

5. తథా దేశం కాలం విధిం చ జ్ఞాత్వా క్రియమాణైవ కృషిస్సస్యం ఫలతి. న హి కృషివిధిమజానన్తః కృషిం కుర్యుః ఏవం దేశకాలాద్యభిజ్ఞా ఏవ వణిజో వాణిజ్యేనార్థం సమ్పాదయన్తి న తు మూఢాః. కామశ్చ కలాశాస్త్రాభిజ్ఞా

---

బోధించుచున్నందున మోక్షసాధనమైనది ఉపనిషద్విద్యయే కావచ్చును. తక్కిన మూడు పురుషార్థములు విద్యావిహీనులచే సంపాదింపదగియున్నవి. కావున ధర్మార్థ కామములకు గూడ విద్యయే సాధనమనుట యెట్లుపొసగును?

ఉ:- 4. విద్యలేని శూద్రాదులుగూడ బావులుత్రవ్వించియు చెరువులు నిర్మించియు దేవాలయముల గట్టించియు నిట్టికార్యములద్వారా ధర్మమును సంపాదింపవచ్చును. వ్యవసాయము వ్యాపారము నొనర్చి యర్థము (ధనము) ను, శరీరదార్ఢ్యమువలన గామమును సంపాదింపవచ్చును. కాని యీ సంపాదనముగూడ నందుకు దగిన జ్ఞానమున్నవారే చేయగల్గుదురు. ఎట్లన—ఒక ధర్మకార్యము చేయబూనినవాడు 'ఇది ధర్మమనియు, నిందుచే స్వర్గము లభించుననియు, పూర్వీకులు జాలమంది యీధర్మము నాచరించిరనియు,

ఏవ యథావిధి యథాకాలం స్త్రీపురుషతత్త్వానుగుణం సంయోగం కుర్వన్త ఏవ సమ్పాదయన్తి. అనభిజ్ఞాస్తు పశువద్యయా కయాచిద్వ్యథా కథఞ్చిన్మైథునంకృత్వా రోగాదికమనిష్టమేవ సమ్పాదయన్తి. తస్మాత్పురుషార్థకామిభిస్సర్వైరపి పురుషైర్విద్యావద్భిర్భవితవ్యమ్.

---

వారివలె నేనుగూడ దీనిజేయవలెననియు ఈ సత్కార్యమును జేయవలసినదిగా బ్రాహ్మణు డుపదేశించుచుండెననియు, వర్ణములయందు బ్రాహ్మణవర్ణము శ్రేష్ఠమైనదని పురాణములు వెల్లడించుచుండెననియు నీవిధముగా దెలిసికొనినవాడే ధర్మకార్యముల జేయును. ఈ జ్ఞానమునే విద్యయని చెప్పవలెను. చదువుట వ్రాయుట మాత్రమే విద్యకాదు. కావున ధర్మకార్యముల జేయు ప్రతివాడును విద్యావంతుడనియే యెఱుంగవలెను.

5. "దేశము—కాలము—విధానము" వీనిని గుర్తించి చేయబడు వ్యవసాయమే పంటను పండించును. వ్యవసాయ పద్ధతి నెఱుగనివారు వ్యవసాయ మొనర్పరు. ఇట్లే దేశకాల పరిస్థితుల దెలిసినవారే వ్యాపారమొనర్చి ధనముసంపాదింతురు కాని మూర్ఖులార్జింపజాలరు. కామశాస్త్రము దెలిసికొని కాలానుగుణముగ, స్త్రీపురుష తత్త్వములగుర్తించి రమించువారే కామమను పురుషార్థమును సంపాదింతురు. కామశాస్త్రము దెలియనివారు పశువులవలె క్రీడించి రోగములపాలగు

6. నను—కేయం విద్యా నామ? ఉచ్యతే, సాభాసాన్తఃకరణవృత్తిర్విద్యా. అన్తఃకరణం హి సత్త్వమయత్వే నాతిస్వచ్ఛమాత్మానం ప్రతిబిమ్బంగృహ్ణాతి, సూర్యప్రతిబిమ్బమివ ముకురః. దేహస్తుమలినత్వాన్న తత్ప్రతిబిమ్బగ్రాహీ, యథా ఘటస్సూర్యప్రతిబిమ్బం న గృహ్ణాతి.

7. అస్య చాన్తఃకరణస్య సాదిత్వేన సావయవత్వాత్పరిణామోఽస్తి. నిరవయవం హి వస్త్వపరిణామి. ఇదిఞ్చాన్తః

---

దురు. కావున బురుషార్థముల సాధింపదలచిన వారందఱు విద్యావంతులై యుండవలెను.

6. విద్యయన నెద్ది? వినుడు!

చిత్ప్రతిభింబముగల యంతఃకరణ వృత్తి విద్యయని పిలువబడును. ఆ వృత్తి యెట్లేర్పడునో చూడుడు! అంతఃకరణము సూక్ష్మభూతముల సత్త్వాంశములచేఁ దయారైనది గాన మిక్కిలి స్వచ్ఛముగా నుండును. అందుచే నద్దము సూర్యుని ప్రతిబింబమును గ్రహించినట్లంతఃకరణ మాత్మ యొక్క ప్రతిబింబమును తనలోనికి గ్రహించును. దేహము మలినమైనదిగాన మట్టికుండ యెట్లు గ్రహింపజాలదో అట్లే యాత్మ ప్రతిబింబమును గ్రహింపజాలదు.

7. ఈ యంతఃకరణము సూక్ష్మభూతము (పంచతన్మాత్ర) ల తరువాత సృజింపఁబడినది గాన నిది "ఆదిగల"

కరణమన్తస్సుఖాద్యాకారేణ స్వయమేవ పరిణమతే, బహిస్తు చక్షురాదిద్వారా. యథా తటాకోదకం కుల్యాత్మనా నిర్గత్య కేదారం ప్రవిశ్య చతుష్కోణత్వాద్యాకారం భజతే, తథా అన్తఃకరణమపి చక్షుర్ద్వారా నిర్గత్యఘటాది విషయాకారం భజతే. సోఽయమన్తఃకరణ పరిణామో వృత్తిరిత్యుచ్యతే.

---

వస్తువు (అనాదికాదు) మఱియు నైదు తన్మాత్రల సత్త్వాంశములగలిపి సృజింపబడినదిగాన నిది సావయవ పదార్థము (అనగా నవయవములుగలది). కావున దీనికి పరిణామము (మార్పు) జెందు స్వభావముకలదు. అవయవములేని (నిరవయవ) వస్తువే పరిణామ రహితమైనది. ఈ యంతఃకరణమొకప్పుడు సుఖాకారముగ మఱియొకప్పుడు దుఃఖరూపముగా నిట్లు వేర్వేరు రూపములుగ దేహమందుండియే పరిణమించుచుండును. ఇట్లే నేత్రములద్వారా దేహము వెలుపలకు వచ్చియు వస్తువులయాకారము ధరించుచుండును. ఎట్లన— చెరువులోని నీరు తూములనుండి వెలుపలకువచ్చి కాలువగా ప్రవహించి నలుచదరమైన మడిలోజేరి తానును నలుచదరమగు నాకారము ధరించును. అట్లే యంతఃకరణము గూడ నేత్రములద్వారా బయటకువచ్చి ఆయాపదార్థముల యాకారమును ధరించును. ఇట్టి యంతఃకరణ పరిణామమునకే 'వృత్తి' యని పేరు.

8. ఏతద్వృత్తిప్రతిఫలితచైతన్యం జ్ఞానమిత్యుచ్యతే జ్ఞానావచ్ఛేదకత్వాద్వృత్తేః. సచైతన్యాభాసేయం వృత్తిరేవ విద్యా, అనయా హి విద్యయా ఘటాదివిషయావారకమవిద్యాపరపర్యాయమజ్ఞానం నాశ్యతే. తతశ్చ విద్యాగతచైతన్యాంశవశాద్ఘటాదిస్ఫురణంజాయతే. అచిద్రూపస్య ఘటాదేః స్వతఃస్ఫురణా—యోగాత్. తతోఽయం ఘట ఇతి ప్రత్యక్షంజాయతే.

9. ఏవం వేద్యన్తే ఘటాదయః పదార్థా అనయేతి

---

8. ఈ వృత్తియందు ప్రతిఫలించిన చైతన్యమునే 'జ్ఞాన'మని వ్యవహరింతురు. ఒక్కొకవృత్తి ఒక్కొకవిషయజ్ఞానమును వేరుపరచుచుండును. చైతన్య ప్రతిబింబముగల యంతఃకరణ వృత్తియే విద్య. ఈ విద్య ప్రాపంచిక పదార్థముల నావరించియున్న యజ్ఞానమును నశింపజేయును. పిమ్మట నావృత్తియందలి చైతన్యాంశము వలన నాయాజ్ఞాన ముదయించుచున్నది. ఘటాది పదార్థములు జడములగాన తమంతటదాము తెలియబడవు. వృత్తియందలి చైతన్యము వలననే పదార్థస్ఫురణగలిగి అటుపై బ్రత్యక్షము కలుగుచున్నది.

9. 'విద్యా' అను శబ్దమునకు బైదెల్పిన యర్థము 'వేద్యన్తే పదార్థా అనయా' అను వ్యుత్పత్తిచే లభించుచున్నది. అనగా దేనిచేత ప్రాపంచమందలి పదార్థములన్నియు తెలిసికొనబడుచున్నవో అది విద్యయని వ్యుత్పత్త్యర్థము.

విద్యా. అనయేతి కరణే తృతీయా. విద్యా హి వేత్తురాత్మనః కరణమ్.

10. న చాన్తఃకరణోపహితస్యాత్మనః కథ—మన్తఃకరణం కరణమితి వాచ్యమ్. అన్తఃకరణస్య హి కర్త్రంశః కరణాంశ ఇత్యస్త్యంశద్వయమ్, సావయవత్వాత్. అతఏవాహమిచ్ఛామీతి మమ మన ఇతి చ ప్రతీతిర్ద్విధా భవతి.

11. తత్ర కర్త్రంశభూతాన్తఃకరణోపహితస్య కర్తురాత్మనః స్యాదన్తఃకరణం కరణాంశరూపం కరణమ్. అతఏవ

---

పదార్థముల దెలిసికొనుటకు విద్య సాధనమని ఫలితార్థము.

10. ప్రశ్న:- అంతఃకరణమునందు జేరిన యాత్మ కర్తయగుచుండ నాతనికి అంతఃకరణము సాధనమగుటెట్లు?

ఉత్తరము:- అంతఃకరణము అవయవములుగల పదార్థముగాన దానికి రెండుభాగములుండును. అందొక భాగము కర్తగా వ్యవహరించును. రెండవది సాధనముగా నుండును. 'నేను తలచుచున్నాను' అనునపుడు కర్తగా భాసించును. 'నాయొక్క—మనస్సు' అనునపుడు మనస్సు సాధనముగా భాసించును.

11. అందు కర్త్రంశమైన యంతఃకరణము నాశ్రయించి ఆత్మ కర్తగా వ్యవహరించునపుడు రెండవ భాగమైన కరణాంశరూపమగు నంతఃకరణము సాధనముగా నుండును.

తస్యాన్తఃకరణమితి వ్యవహారః. చక్షురాదివ్యాపారమనపేక్ష్య హ్యన్త. స్సుఖాద్యుపలబ్ధేః కరణమ్ప్రవతీదమ్మనః.

12. చక్షురాదీని తు బహిష్కరణాని. తస్మాదన్తః కరణవృత్తిర్విద్యా. ఇయఞ్చ వృత్తిర్ద్విధా. ఆత్మాకారా అనాత్మాకారా చేతి. ఆత్మాకారా వృత్తిరేవ నిరాకారేతి నిర్వికల్పేతి చోచ్యతే. అనాత్మాకారా తు సాకారేతి సవికల్పేతి చోచ్యతే.

---

'ఆతని యొక్క అంతఃకరణము' అనువాడుక, పైదెల్పినరీతి సంభవించినది. అంతః = లోపలి, కరణం = సాధనము 'అంతఃకరణము.' మనస్సున కీపేరు ఎట్లువచ్చెననగా— నేత్రము శ్రోత్రము మొదలగు నింద్రియములతో బనిలేక లోలోపలనే సుఖదుఃఖముల ననుభవింప జేయుటకుసమర్థమైనదిగాన మనస్సున కీపేరు వచ్చెను.

12. నేత్రము మొదలగు నింద్రియములు బాహ్యవస్తువుల గ్రహించునవి. విద్యయన్నదో—అంతఃకరణవృత్తి యని నిరూపింపబడినది. ఈ వృత్తి రెండు విధములుగానుండును. అందొకటి యాత్మాకారవృత్తి మఱియొకటి అనాత్మాకార వృత్తి. ఆత్మాకారవృత్తి నిరాకారవృత్తియని నిర్వికల్ప వృత్తియనియు పిలువబడును. అనాత్మాకారవృత్తి సాకార వృత్తియని, సవికల్పవృత్తియనియు వ్యవహరింప బడును

13. తత్రాత్మాకారాయా ఏవ వృత్తేర్ముఖ్యం విద్యాత్వమ్, సర్వావిద్యానివారకత్వాత్. ఇయమేవ పణ్డేత్యుచ్యతే. ఏతద్వానేవ పణ్డిత ఇత్యభిధీయతే. పణ్డా ఆత్మజ్ఞానమితి శ్రీ శఙ్కరభాష్యాత్. 'పాణ్డిత్యం నిర్విద్యే'తి శ్రుతేశ్చ.

14. అనాత్మాకారా తు విద్యా అముఖ్యవిద్యా. సర్వావిద్యాఽనివర్తకత్వాత్ తత్పదార్థావారకాజ్ఞాననివారకత్వాచ్చ. తత్ర ముఖ్యా ఏకైవ. తద్విషయస్యాత్మన ఏక

---

13. అందాత్మాకారమైన వృత్తియే ప్రధానమగు విద్యయని గ్రహించవలెను. ఏలయన–అవిద్యనంతటిని నాశనముగావించు సామర్థ్యము దానికిమాత్రమే యున్నది. ఇట్టి విద్యకు "పండ"యని మఱియొక పేరు. "పండ" గల్గినవాడు పండితుడు. పండయన నాత్మజ్ఞానమని శ్రీశంకరభాష్యము వలనను వేదము వలనను దెలియుచున్నది.

14. పై దెల్పిన యాత్మాకారవృత్తిరూపమగు విద్య గాక అంతఃకరణవృత్తిరూపమైన మఱియొక విద్యగలదు. ఈవిద్య వలన అవిద్యయంతయు నశింపదు గాన నిది యముఖ్యమైన విద్య ఇది యే పదార్థముపై ప్రసరించునో అచటియజ్ఞానావరణమును నశింపజేసి ఆ పదార్థమును స్ఫురింపజేయును పదార్థములు భిన్నభిన్నములైనందున నానాపదార్థముల భాసింపజేయు విద్యలును బహువిధములై యుండును. పూర్వము దెల్పిన ఆత్మాకారవృత్తి రూపమగు విద్య

త్వాత్. అ ముఖ్యా విద్యాస్తు నానా. తద్విషయానాత్మనానా
త్వాత్. అన్తఃకరణ వృత్తిరూపేయం విద్యా. ఉభయో
త్పాద్యతే సా చ విద్యేత్యుచ్యతే ఉపచారాత్.

15. తత్ర ఉపనిషద్భిః తదర్థప్రతిపాదకైస్సూత్రైః
గీతాశ్లోకైర్భాగవతాది సత్పురాణైరధ్యాత్మ రామాయణాది
కావ్యైః ప్రబోధచన్ద్రోదయాది నాటకైశ్చ షడ్డోత్పాద్యత
ఇత్యుపనిషదాదీనాం విద్యాత్వం ముఖ్యమ్. ముఖ్యవిద్యో
త్పాదికాః ఖలువిద్యాః ముఖ్యా ఏవ భవన్తి, యాస్త్వముఖ్య
విద్యోత్పాదిన్యస్తా విద్యా అముఖ్యాః.

---

మాత్రము "ఒక్కవిధమే." ఏలయన అందు భాసించు "నాత్మ"
ఒక్కటి యగుటయే యిందుకు గారణము ఈరెండు విద్యలు
నంతఃకరణ వృత్తిరూపములేగాన రెంటికిని "విద్య" యనుపే
రు చెల్లుచున్నది, కాని విద్యాశబ్దమున కాత్మజ్ఞాన మనునది
ముఖ్యార్థము పదార్థజ్ఞాన మనునది లాక్షణికార్థము

15, ఉపనిషత్తులు—వాని యర్థమును బోధించు బ్రహ్మ
సూత్రములు—భగవద్గీత—భాగవతము మున్నగు పురాణము
లు—అధ్యాత్మ రామాయణాది కావ్యములు— ప్రబోధ చం
ద్రోదయము మున్నగు నాటకములు నాత్మజ్ఞానమునకు
సాధనములుగాన నివి ప్రధాన విద్యలై యున్నవి. ప్రాధాన్య
మెట్టులన—ప్రధాన విద్యయైన యాత్మజ్ఞానమును కలుగజేయు
నవిగాన నివియు ప్రధానములే, తదితర జ్ఞానమును కలిగిం
చునవి అముఖ్య విద్యలు.

16. అముఖ్యవిద్యాశ్చ శ్రుతిస్మృత్యాద్యాః. తత్ర పణ్డితేన మోక్షస్సమ్పాద్యతే. అముఖ్య విద్యావతా తు ధర్మాదిత్రికమితి వివేకః.

17. ముముక్షుత్వస్య స్త్రీశూద్రాది సాధారణత్వా త్తజ్ఞోపజననే సర్వేషా మస్త్యధికారః. పరన్తు ద్విజైరుపనిషద్భిః ప్రజ్ఞా జననీయా 'శ్రోతవ్య' ఇతి శ్రుతేః. స్త్రీశూద్రాదిభిస్తు పురాణాదిభిః, తేషాం వేదేష్వనధికారాత్. 'స్త్రీశూద్రద్విజబన్ధూనాం త్రయీ న శ్రుతిగోచరా, తేషామేవానుకమ్పార్థం పురాణాదిప్రవర్తన' మితి వచనాత్.

---

16: కర్మకాండను బోధించు వేదము, ఆ యర్థమును ప్రతిపాదించు ధర్మశాస్త్రములు—వానిని బలపరచు నితిహాస పురాణములు మున్నగునవి యముఖ్యవిద్య. వీనిలో ముఖ్య విద్యనాశ్రయించినవాడు మోక్షమును సంపాదించును. అముఖ్య విద్యనాశ్రయించినవాడు ధర్మార్థకామములనుసంపాదించునని తెలియవలెను.

17. మోక్షము గావలెనను కోరిక స్త్రీలు శూద్రులు మున్నగువారి కందరికిని సమానముగా నుండును గాన ఆత్మజ్ఞానము నెల్లరు సంపాదించు కొనవచ్చును. కాని, ద్విజులు ఉపనిషత్తుల ద్వారమునను తక్కినవారు పురాణముల మూలమునను ఆత్మజ్ఞానము సాధింపవలెను. వీరికి వేదార్థమును తెలియజేయుటకే పురాణాదులు ఏర్పడెను.

18. న చ స్త్రీశూద్రాదిభిః కిమపరాద్ధమితి వాచ్యమ్, ఉపనయనాభావాత్.

19. న చోపనీయన్తాం తేఽపీతి వాచ్యమ్, అద్విజానాముపనయనాయోగాత్.

20. న చోపనయనాత్తేఽపి ద్విజా ఏవేతి వాచ్యమ్ ద్విజాతేర్ద్విజాత్యాముత్పన్న ఏవ ద్విజఇతి కృత్వా యస్య

---

18 ప్ర:- స్త్రీలు శూద్రులు వేదము వినరాదనుటకు వారొనర్చిన యపరాధ మేమి కలదు?

ఉ:- ఉపనయనము గానిదే వేదము జదువుట కధికారముండదు.

19 ప్ర:- అటులయిన వారుపనయనము చేసి కొందురు గాక.

ఉ:- ద్విజేతరుల కుపనయనాధికారము లేదు.

20. ప్ర:- ఉపనయన రూపమగు ద్వితీయజన్మగల వారు ద్విజులని చెప్పబడుదురు. కావున శూద్రుల కుపనయన ముపనయనము చేసిన వారేల ద్విజులుకారు?

ఉ:- ఓయీ! ద్విజశబ్దమునకు నీవుచెప్పిన యర్థము సరిగనే యున్నది. కాని ద్విజుడగుట కుపనయన మొక్కటియే కారణముకాదు. ద్విజదంపతులకు బుట్టియుండుటయు నొకకారణము. పుట్టుకచే సంక్రమించిన ద్విజత్వము ఉపనయనముచే ప్రబలమగుచున్నది. ద్విజులై జన్మించనివారికి

జన్మనా అముఖ్యముక్తం ద్విజత్వం స ఏవ ముఖ్యం ద్విజత్వ ముపనయనాత్ప్రాప్నోతీతి.

21. (శ్రీ) ఖణ్డద్రుమగత ఇవ వహ్నిర్నిమ్బద్రుమగ తోఽపి శీతవారణాదికం కరోత్యేవేతి న తత్ర కోఽపి విశేషః. ఏవ ముపనిషద్భిరుత్పాదితేవ కావ్యాదిభిరుత్పాదితాపి పజ్ఞా అజ్ఞానవారణాదికం కరోత్యేవేతి న తత్ర కోఽపి విశేషః. తస్మాత్ స్త్రీ శూద్రాదీనా ముపనిషదధ్యయనే వ్యర్థ ఏవా గ్రహః.

22. సర్వైరపి పజ్ఞోపజనన ఏవ బలవానాగ్రహః కర్తవ్యః. సా హ్యుపనిషత్పురాణ శ్రవణాది కర్తురపి దుర్లభా.

---

ఉపనయనమాత్రముచే ద్విజత్వము సిద్ధింపదని తెలియ వలెను.

21. అగ్ని చందనపు కట్టెయందున్నను వేపకట్టె యందున్నను చలిని పోగొట్టుటలో వేడినిచ్చుటలో భేదముం డదు. అట్లే ఆత్మజ్ఞాన ము పనిషత్తులవలన గలిగినను పురా ణాదులవలన గలిగినను ఒక్కటియే. అది యజ్ఞానమును నశిం పజేయుటలో భేదములేదు. కావున స్త్రీ—శూద్రాదు లుప నిషత్తులనే జదువవలెనను పట్టుబట్టుటలో నర్థములేదు.

22. అందఱు నాత్మజ్ఞానము సంపాదించుటలో పట్టు దల చూపవలెను. అయ్యది యుపనిషత్తులను పురాణములను విని మాత్రమున కలుగదు. 'ఎంతవినినను ఆస్తికత్వము

'శ్రుత్వాప్యేనం వేద నచైవ కశ్చి' దితి శాస్త్రాత్. శమాది యుక్తస్యతూపనిషచ్ఛ్రవణాది కర్తుః ప్రయత్నలభ్యా. 'శాన్తో దాన్త ఉపరతస్తితిక్షుశ్శ్రద్ధావిత్తస్సమాహితో భూత్వాఽఽత్మన్యేవాత్మానంపశ్యే' దితి శ్రుతేః. తస్మాత్పర్జ్ఞాకామిభిస్సర్వైశ్శమాది సాధ సమ్పన్నైర్భవితవ్యనమ్,

23. అముఖ్యాస్తు విద్యాస్తర్క వ్యాకరణాదిరూపా నానా సన్తి. 'పర్వతో వహ్నిమాన్ ధూమవత్త్వాత్; రామ శబ్దో ఘఞన్తః పుంలిఙ్గ' ఇత్యాద్యవాత్మ పదార్థజ్ఞానం

---

దెలియ' దని శాస్త్రము వచించుచున్నది. అది శమదమాది గుణములద్వారా లభించును. కావున నాత్మయాథాత్మ్యము నెఱుగగోరిన వారందఱు బహిరింద్రియనిగ్రహ (శమ) ము- అంతరింద్రియనిగ్రహ (దమ) ము మున్నగు గుణముల నభ్యసింపవలెను, 'శమదమాది సంపన్నుడై నిస్సంకల్పుడై యేకాగ్రచిత్తుడై బుద్ధికి సాక్షిగానున్న ఆత్మ వస్తువును గుర్తింపవలె' నని శ్రుతి వచించుచున్నది.

23. తర్కము, వ్యాకరణము మున్న గువిద్యలన్నియు నముఖ్యవిద్యలు. ఇట్టివి పెక్కువిద్యలుగలవు (తర్కము) "పొగ కనిపించు చున్నందున ఆ కొండపై నగ్ని యుండితీరును" ఇట్టియూహలు తర్కశాస్త్రమువలనను, (వ్యాకరణము) క్రీడించుటయను నర్థముగల 'రమ్' అనుధాతువునకు 'ఘఞ్' ప్రత్యయముజేర్చిన రామశబ్దము సిద్ధించునని వ్యాకరణము

తర్కాదివిద్యాభ్యోజాయతే.

**24.** విద్యా పునరష్టాదశవిధా. 'అఙ్గాని వేదాశ్చత్వారో మీమాంసా న్యాయవిస్తరః। పురాణం ధర్మశాస్త్రం చ విద్యాహ్యేతాశ్చతుర్దశ॥ ఆయుర్వేదో ధనుర్వేదో గాన్ధర్వశ్చార్థశాస్త్రక' మితి చతస్రః విశిష్యాష్టాదశ. ఛన్దో వ్యాకరణనిరుక్తజ్యోషాదీని షడఙ్గాని. ఋగ్యజుస్సామాథర్వాణశ్చత్వారో వేదాః. పూర్వమీమాంసా ఉత్తరమీమాంసా

---

వలనను దెలియుచున్నది.

24. సామాన్యముగవిద్య పదునెనిమిది విభాగములుగనున్నది. అవియెవ్వియన—

వేదములు:—

1 ఋగ్వేదము
2 యజుర్వేదము
3 సామవేదము
4 అథర్వవేదము
} 4

వేదాంగములు:—

1 శిక్ష
2 వ్యాకరణము
3 ఛందస్సు
4 నిరుక్తము

చేతి ద్వివిధా మీమాంసా. కాణాదగౌతమీయభేదేన ద్వివిధో న్యాయవిస్తరః. మత్స్యకూర్మస్కాన్దాదిభేదేనాష్టాదశవిధం పురాణమ్. మనుగౌతమపరాశరాదిభిః కృతం బహువిధం ధర్మశాస్త్రమ్. ఆయుర్వేదో వైద్యకమ్. ధనుర్వేదశ్చాపశాస్త్రమ్. గాన్ధర్వం సంగీతశాస్త్రమ్. అర్థశాస్త్రమ్ రాజనీతిరితి వివేకః.

24. ఏతా హి విద్యా యథాసమ్భవం పురుషార్థచతుష్టయప్రదాః. ఏతాశ్చగీర్వాణభాషాయాం వర్తన్తే. గీర్వాణభాషా చ సర్వభాషోత్తమా. అత ఏవేమా విద్యాశ్చ సర్వో

---

| | |
|---|---|
| 5 జ్యోతిషము } | 6 |
| 6 కల్పము } | |
| పూర్వోత్తర మీమాంసా శాస్త్రము | 1 |
| కాణాదగౌతమతర్క శాస్త్రము | 1 |
| మత్స్యకూర్మాది పురాణవాఙ్మయము | 1 |
| మనుగౌతమాది ధర్మశాస్త్రము | 1 |
| వైద్యబోధకమగు నాయుర్వేదము | 1 |
| బాణవిద్యాబోధక ధనుర్వేదము | 1 |
| సంగీతబోధకమగు గాంధర్వము | 1 |
| రాజనీతిబోధకమగు నర్థశాస్త్రము | 1 |
| | 18 |

25. పై దెల్పిన విద్యలు ఆయావిషయములయోగ్యతనుబట్టి ధర్మార్థ కామమోక్షము నిచ్చును. పై విద్యలన్నియు

త్తమాః. ఇమాశ్చ వర్ణాశ్రమవిభాగవతి హిన్దూదేశే వర్తన్త
ఇతి సర్వోత్తమోఽయం దేశః. ఏతద్విద్యాశ్రయత్వాద్ధిన్దూ
మతఞ్చ సర్వోత్తమమ్. ఆసు చ విద్యాసు సర్వాసు సర్వథా
బ్రాహ్మణస్యాధికార ఇతి సర్వోత్తమో బ్రాహ్మణః. అతఏవ
సర్వైః పూజ్యః.

26. క్షత్రియవైశ్యయోస్తు వేదవిద్యానామధ్యయన
ఏవాధికారో నత్వధ్యాపనే. స్త్రీశూద్రాదీనాన్తు పురాణాది
శ్రవణ ఏవాధికారో న తు వేదశ్రవణేఽపి. ఏవం వ్యాకరణ
శ్రవణేఽపి స్త్రీశూద్రాదీనాం నాధికారః ఛన్దోవత్సూత్రాణి

---

సంస్కృతభాషయందున్నవి. సంస్కృతము భాషలన్నిటియం
దుత్తమము. ఆ భాషయందున్న యీ విద్యలన్నియు నుత్త
మములైనవి. ఇవియన్నియు వర్ణాశ్రమ ధర్మములుగల
హిందుదేశమున నున్నవిగాన నీదేశముకూడ సర్వోత్తమ
మైనది. ఇట్టివిద్యలకు పెన్నిధియైన హిందుమతము సర్వోత్త
మము. ఈ విద్యలన్నిటి యందన్ని విధముల నధికరించిన
బ్రాహ్మణుడెల్లరిచే వందనీయుడు.

26. క్షత్రియ వైశ్యులన్ననో పైవిద్యలను దాము
చదువవచ్చునుగాని యితరులకు బోధించుటకు వీలు లేదు.
స్త్రీలు శూద్రులు పురాణాదుల వినవచ్చును. గాని వేదము
వినగూడదు. వ్యాకరణ పాణిని మహర్షి రచియించిన
వ్యాకరణసూత్రములు వేదతుల్యములని మహాభాష్యకారులు

భవన్తీతి భాష్యాద్వ్యాకరణసూత్రాణి హి వేదప్రాయాణి.

27. సంస్కృతభాషాభ్యాస ఏవ స్త్ర్యాదీనామయుక్త ఇతి కేచిత్. వేదవేదాఙ్గాభ్యాస ఏవాయుక్తః సంస్కృత భాషాభ్యాసస్తు యుక్త ఏవేత్యన్యే. శాస్త్రాభ్యాస ఏవాయుక్తః కావ్యనాటకాద్యభ్యాసస్తు యుక్త ఏవేతి పరే. మమ తు స్త్రీశూద్రాదీనాం స్వదేశభాషాభ్యాస ఏవ యుక్త ఇతి ప్రతిభాతి. గీర్వాణభాషాభ్యాసే హి వేదాభ్యాసాదిష్వప్యతి ప్రసఙ్గస్స్యాత్.

---

వచించిరికాన వీనిని స్త్రీ–శూద్రులు వినరాదు.

27. స్త్రీలు, శూద్రులు సంస్కృతభాష నభ్యసింప వచ్చునా లేదాయను విషయమున పులువురు పండితులు పలు తెఱంగుల జెప్పుచున్నారు. ఎట్లన–సంస్కృతభాష నభ్యసింపవచ్చును కాని వేదవేదాంగముల నభ్యసింపరాదని కొందరందురు. కావ్యనాటకములు జదువవచ్చును. శాస్త్రములు మాత్రము జదువరాదని కొందఱి యాశయము. ఇందు నాయభిప్రాయమేమనిన—వారు దేశ నభ్యసించుటయే కర్తవ్యమని తోచుచున్నది. సంస్కృతభాష జదువవచ్చుననిన సంస్కృత భాషామయమైన వేదశాస్త్రములందుగూడ ప్రవృత్తికలుగును.

28. స్వదేశభాషాసు చ వేదాన్తార్థప్రకాశకా భాషా గ్రన్థా బహవస్సన్తి. తదధ్యయనాత్పన్థా జనయితుం శక్యత ఏవేతి న మోక్షహానిః. వాపీ కూపకృషివాణిజ్య సమ్భోగాది కర్మకౌశలాన్యపి జాయన్త ఏవేతి నాపి ధర్మార్థకామ హానిః. తస్మాత్ స్త్రీశూద్రాదిభిరవశ్యం దేశభాషాభ్యసనీయా.

---

28. ప్ర:- స్త్రీ-శూద్రులు సంస్కృతభాష జదువరాదనిన వారు వేదాంతార్థమును దెలిసికొనుటెట్లు?

ఉ:- వేదాంతమునకై సంస్కృతముతో బనిలేదు. వేదాన్తార్థమును బోధించు గ్రంథరాజములు దేశభాషలన్నిటియందనేకముగలవు. వానినిజదివి వేదాన్తము దెలిసికొనవచ్చును. దానిని మననముచేసి యాత్మజ్ఞానము బడయవచ్చును. కావున మోక్షమునుగూర్చి వారి కేవిధమైన లోపము గలుగజాలదు. బావులు చెఱువులు దేవాలయములు కట్టుట మున్నగు సత్కర్మలొనర్చి ధర్మమును, వ్యవసాయము వ్యాపారముజేసి యర్థమును, రతిసుఖముచే గామమును సంపాదింపవచ్చును గాన సంస్కృతభాష లేనందున స్త్రీశూద్రులకు గలిగెడి లోపమెద్దియును గానరాదు. కావున వారు తప్పక తమ దేశభాషను బాగుగ నభ్యసించవలెను.

29. నను—స్వదేశభాషేవ స్వరాజభాషాపి స్త్రీశూద్రాదిభిరభ్యసనీయా, రాజసేవాచరణార్థమితి చేన్నైవమ్. స్త్రీణాం శూద్రాదీనాఞ్చ క్రమాత్పతిసేవా ద్విజసేవైవ కర్తవ్యేతి. వస్తుతస్తు శూద్రాదీనామస్తునామ స్వరాజభాషాభ్యాసః, స్త్రీణాన్త్వయుక్త ఏవ. రాజసేవాచరణాయోగ్యత్వాత్తాసామ్. న హి పురుషధౌరేయనిర్వర్త్యా రాజోద్యోగాః స్త్రీభిర్నిర్వోఢుం శక్యన్తే.

30. నను—స్త్రీభిర్మా క్రియతాం రాజోద్యోగః, రాజవిద్యా త్వభ్యస్యత ఇతి చేత్—స్త్రీణామయం రాజవిద్యాభ్యాసః కిమర్థః? న తావద్ధర్మార్థః, రాజవిద్యాయా ధర్మా

---

29. రాజకీయోద్యోగము జేయుటకై రాజభాషను స్త్రీశూద్రు లభ్యసింపరాదాయనిన నదియు బనికిరాదు. స్త్రీలకు బతిసేవయు, శూద్రులకు ద్విజులొనర్చు యజ్ఞయాగాది సహకారము కర్తవ్యమై యున్నది. ఇంకను విచారించిన— శూద్రులు రాజకీయోద్యోగముల జేయుటకై రాజభాష నభ్యసించుటలో నాక్షేపణములేదు. స్త్రీలుమాత్రము రాజకీయోద్యోగముల కర్హురాండ్రు కానందున వారికి రాజకీయ భాషాభ్యాసము తగనిపని. కార్యదక్షులైన పురుషులు నిర్వహింపవలసిన రాచకార్యములు స్త్రీలవలన నెరవేరజాలవు.

30. ప్ర:- స్త్రీలు రాజకీయోద్యోగము చేయకపోనిండు; రాజభాష నేర్చుటలో తప్పేమున్నది?

చరణేఽనుపయోగాత్. నాప్యర్థార్థః, అస్వతన్త్రాయాః స్త్రియా అర్థార్జనాయోగాత్. నాపి కామార్థః, కామే రాజవిద్యాయా అనుపయోగాత్. స్వదేశవిద్యయైవ తత్సిద్ధేః. నాపి మోక్షార్థః, ఉక్తయుక్తేరేవ. న చ రాజపురుషైస్సహ సమ్భాషణార్థమితి వాచ్యమ్, కులాఙ్గనానాం వచః ప్రియతమశ్రుతేరతిథిరేవేత్యుక్తత్వాత్.

31. కిఞ్చ రజోదర్శనాత్ప్రాగేవ స్త్రీభిర్విద్యాభ్యాసనీయా, పశ్చాత్పతిసేవైవ కర్తవ్యేతి కృత్వా పతివ్రతాయా

---

ఉ:- ఉద్యోగము చేయనిచో నిక రాజభాషాభ్యాసమొనర్చుటెందులకు? అందేమైన ధర్మము సిద్ధించునాయనిన రాజవిద్యకు ధర్మాచరణమునకు నెట్టిసంబంధములేదు. అర్థము (ద్రవ్యము) సమకూడునా? యనిన నదియుకల్ల. అస్వతంత్రలైన స్త్రీలు ధనమెట్లు సంపాదింపగలుగుదురు? కామప్రాప్తి కలుగునాయనిన కామానుభవ విషయమున రాజభాషకు సంబంధములేదు. మోక్షము వచ్చునాయనిన దానితో బొత్తుగా సంబంధములేదు. పోనిండు! రాజకీయోద్యోగులతో మాటలాడుటకై స్త్రీలు రాజభాష జదువవచ్చునుగదా! యని ప్రశ్నింతురు. ఇదియు ననావశ్యకమే. ఏలయన కులస్త్రీలు తనుపతితోదప్ప నితరులతో సంభాషింపరు.

31. మఱియు స్త్రీలచదువు రజస్వలగాకపూర్వమే ముగియవలెను రజస్వలయైనది మొదలామె పతిసేవయే

ధర్మజ్ఞానమేవ స్త్రీణామావశ్యకమ్. తే చ ధర్మాః స్వదేశ
భాషాయామేవ ప్రపఞ్చితా ఇతి స్వదేశభాషైవ దర్శితస్వ
ల్పకాలే స్త్రీభిరభ్యసనీయా. అయన్త్వస్మాకం దేశ ఆన్ధ్ర
ఇత్యత్రత్యస్త్రీభిరాన్ధ్రభాషైవ సవిశేషమభ్యసనీయా.

32. ఆన్ధ్రభాషాయాం హి బహవస్సద్గ్రన్థా భాగవ
తాదయస్సన్తి. తదభ్యాసవశాత్ స్త్రీభిస్సంసారో నిర్వోఢుం
శక్యతే. మోక్షశ్చ సాధయితుమ్.

33. నను—స్త్రీశూద్రాదీనామస్తి పురాణశ్రవణే‌ఽ
ధికారః, పురాణాని చ సంస్కృతభాషాయాం వర్తన్తే.

---

జేయవలసి యుండునుగాన పతివ్రత గాబోవుస్త్రీలకు ధర్మ
విజ్ఞానమే యావశ్యకము. ధర్మములన్నియు దేశభాషలలో
విపులముగ వ్రాయబడియున్నవి. కావున వారికిగల స్వల్ప
వ్యవధిలో దేశభాషయందు పరిశ్రమయొనర్చుట మంచిది.

32. ఆంధ్రభాషలో భాగవతము మున్నగు నుత్తమ
గ్రంథము లెన్నియేని కలవు. వానిని జదివిన స్త్రీలకు సంసార
నిర్వాహణమునకు వలయు ధర్మములు, తత్త్వజ్ఞానమున కుపక
రించు ననేక విషయములును బోధపడును. ఆ గ్రంథముల
సహాయమున వారు ఇహలోకసౌఖ్యమును మోక్షమునుగూడ
సంపాదించుటకు సమర్థురాండ్రగుదురు.

33. ప్ర:— ఓయీ! స్త్రీలకు శూద్రులకు బురాణము
వినుట కధికారము గలదందురు. పురాణములు సంస్కృత

సంస్కృతభాషాజ్ఞానశూన్యానాం కథమ్పురాణశ్రవణాత్తదర్థ బోధః? తస్మాదస్త్యేవ సంస్కృతభాషాభ్యాసే స్త్రీశూద్రాదీనామధికార ఇతి చేన్నైవమ్. పురాణప్రవక్త్రా బ్రాహ్మణేన పురాణార్థస్య దేశభాషయోచ్యమానత్వాత్. అత ఏవ పురాణశ్రవణాధికారః స్త్ర్యాదీనాం న తు తదధ్యయన ఇత్యుక్తమ్.

34 శ్లో॥ అధ్యేతవ్యం బ్రాహ్మణేన వైశ్యేన క్షత్రియేణ చ।
శ్రోతవ్యమేవ శూద్రేణ నాధ్యేతవ్యం కదాచన ॥

---

భాషలో వ్రాయబడినవి. సంస్కృత భాషాజ్ఞానములేని దే అందలి విషయముల గ్రహించుటదుర్లభము. కావున సంస్కృతభాషాభ్యాసమున స్త్రీశూద్రాదు లందఱకు నధికారము కల దనియే చెప్పవలెను కదా!

ఉ:- ఓయీ! పొరపడుచుంటివి. పురాణశ్రవణమనగా పురాణమందలి యర్థమును వినుట. పురాణార్థమును పౌరాణికు లాయా దేశభాషలలో జెప్పుచుందురు. స్త్రీశూద్రులకు పురాణశ్రవణాధికారము గలదనిరి కాని పురాణపఠనాధికారమున్నదని చెప్పరైరి. కావున సంస్కృత భాషాభ్యాసముతో బనిలేదు.

34. పురాణ పఠనాధికారమునుగూర్చి భవిష్యమహాపురాణమున నీ క్రిందివిధముగా జెప్పబడినది.

శ్రౌతం స్మార్తం చ వై ధర్మం ప్రోక్తమస్మిన్మహోత్తమ।
తస్మాచ్ఛూద్రైర్వినా విప్రం న శ్రోతవ్యం కదాచన॥
ఇతి పురాణాధికారే భవిష్యోక్తేః.

35. తదపి పురాణశ్రవణం విప్రమగ్రే కృత్వైవ కుర్యాన్న తు స్వయమ్. అతఏవ—"నాధ్యేతవ్యమిదం శాస్త్రం వృషలస్య తు సన్నిధౌ" ఇతి కేవలశూద్రసన్నిధౌ పురాణాధ్యయనం నిషిద్ధం కౌర్మే.

36. నను—స్త్రీశూద్రాదీనాం పురాణాద్యధ్యయనే తత్ప్రవచనే చ మాస్త్వధికారః, కావ్యనాటకాద్యధ్యయనే

---

"బ్రాహ్మణుడు వైశ్యుడు క్షత్రియు"డును పురాణముల జదువవలెను. శూద్రుడు వినవలెను. అతడెన్నడును జదువకూడదు. ఏలయన పురాణములందు శ్రౌతధర్మములు స్మార్తధర్మములు నందు వివరింపబడియున్నవి. కావున శూద్రులు బ్రాహ్మణసహాయము లేక పురాణార్థమును వినగూడదు.

35. పురాణార్థమును వినునపుడుగూడ ముందు బ్రాహ్మణుని గూర్చొనబెట్టుకొనియే వినవలెను. స్వయముగా వినరాదు. 'కేవలము శూద్రుల సన్నిధియందు పురాణము జదువరా'దని కూర్మపురాణమున జెప్పబడియున్నది.

36. ప్ర:— స్త్రీశూద్రులు పురాణము జదువరాదనుట సరియే. కావ్యనాటకాదుల జదువుటలో నాక్షేపణము లేదు. అందుకై వారు సంస్కృతి మభ్యసింపవలదా?

తత్ప్రవచనే చాస్త్యేవాధికార ఇతి సంస్కృతభాషాభ్యాసస్తైః కర్తవ్య ఏవేతి చేన్నైవమ్. అతిప్రసఙ్గస్స్యాదిత్యుక్తత్వాత్.

37. నను—'మహత్యస్మిన్ కలియుగే కిముపన్యస్యతే త్వయా। మ్లేచ్ఛహూణాదయో వేదాంగధియన్తి యతిస్వయమ్?॥" ఇతి చేత్—"అస్తు! సోఽయం కలేర్దోషః కిముపన్యాసకస్య మే। బ్రవీమ్యహం శాస్త్రసిద్ధం దోషస్స్యాదన్యథామను॥"

38. నను—మ్లేచ్ఛహూణాదిభాషాభ్యాసో ద్విజస్య

---

ఉ:— సంస్కృతము నేర్వవచ్చుననిన కొంత జదివి కొంత విడువ వలెననుట యేటిన్యాయము? వారు సంస్కృత భాషను బొత్తుగా జదువరాదని పూర్వమే నిరూపింపబడినది.

37. ప్ర:— ఆహా! తమధర్మబోధ విపరీతముగనున్నది. వర్ణాశ్రమ ధర్మములులేని పాశ్చాత్య దేశములకు జెందిన మ్లేచ్ఛులు ఆంగ్లేయులు మున్నగు వారెందఱో వేద వేదాంగములను సైత మభ్యసించుచుండ మన భారతీయులలో గొందఱు చదువరాదనుట యేమిన్యాయము?

ఉ:— ఆర్యా! అది కలియుగ ప్రభావము! ధర్మబోధ చేయబూనిన నాకు వారితో నేమిపనియున్నది? నేనుశాస్త్ర సిద్ధమైన విషయమును దెల్పుచుంటిని యథార్థము దెల్పని యెడల దోష మాపాదించును.

38. ప్ర:— మ్లేచ్ఛభాష, ఆంగ్లభాష మున్నగువానిని

ప్యాయుక్త ఏవేతి చేత్ !

—కేనోక్తం యుక్తమితి? "న మ్లేచ్ఛితవా" ఇతి శ్రుతేః మ్లేచ్ఛభాషాదయోహ్యపశబ్దాః.

39. నను—యథా ద్విజైర్మ్లేచ్ఛహూణాదిభాషాభ్యాసః క్రియతే, తథా స్త్రీశూద్రాదిభిరపి వేదవేదాఙ్గాధ్యయనం క్రియతా ఇతి చేత్— తర్హి తే ద్విజాః, తే ద్విజేతరవర్ణాః తాః స్త్రియశ్చ సర్వేఽపి పతితా ఏవ.

40. న చ వేదాధ్యయనస్య సత్కర్మత్వాత్తేన స్త్ర్యాదయో న పతన్తీతి వాచ్యమ్ అవిహితత్వాత్తస్యాచరణేన తే పతన్త్యేవ. యస్య వర్ణస్య యద్విహితంతస్య కరణాద్ధి

---

ద్విజు లభ్యసించుటయు దోషావహముకాదా ?

ఉ:—దోషావహము కాదని యెవరుజెప్పిరి? మ్లేచ్ఛశబ్దోచ్చారణ మొనర్చుట పాపకృత్యమని శ్రుతిమాత దెల్పుచున్నది. మ్లేచ్ఛ పదము లపశబ్దములనియు నిర్ణయింపబడెను.

39. ప్ర:—ద్విజులు మ్లేచ్ఛహూణాదిభాషల నభ్యసించినట్లే స్త్రీశూద్రులు సైతము సంస్కృత భాషాభ్యాస మొనర్పరాదా ?

ఉ:— అట్లయిన నిషిద్ధాచరణమువలన ద్విజులు బతితులైనట్లు స్త్రీశూద్రులుగూడ పతితులయ్యెదరు.

40. ప్ర:— వేదాధ్యయనము పవిత్రకర్మగావున దాని నెవ్వరభ్యసించినను పుణ్యము సంక్రమింపవలదా ?

స పుణ్యాల్లోకాన్గచ్ఛతి! తద్భిన్నస్య చ కరణాత్పతతి. 'అకు ర్వన్విహితం కర్మ నిన్దితఞ్చ సమాచరన్, ప్రసక్తశ్చేన్ద్రి యార్థేషు నరః పతనమృచ్ఛ' తీతి మనువచనాత్. అతఏవ "పరధర్మో భయావహ" ఇత్యుక్తం గీతాయాం.

41. తస్మాద్ద్విజైః సంస్కృతభాషా వేదవేదాఙ్గాది విద్యాశ్చాభ్యసనీయాః. స్త్రీశూద్రాదిభిస్తు స్వదేశభాషా తదాశ్రయగ్రన్థాశ్చాధ్యేతవ్యాః ఇతి.

---

ఉ:— ఏ పుణ్యకర్మ యెవ్వరాచరింపవలెనని శాస్త్రము విధించునో, ఆ వర్ణస్థుడా కర్మ నాచరించినపుడే పుణ్యము వచ్చును. తనకు విధింపబడని కర్మ ఎట్టిదైనను దాని నాచరించిన పాపమే సంక్రమించును. ఈవిషయమున మనుస్మృతి—

"విహితమగు కర్మ నాచరింపకున్నను, నిందిత కర్మ జేసినను, ఇంద్రియ సుఖముల నెంబడించినను మానవుడు పతితుడగు" నని తెల్పుచున్నది.

పరధర్మము భయప్రదమని గీత వక్కాణించుచున్నది.

41. కావున ద్విజులు సంస్కృతభాషను వేద వేదాంగాది విద్యలను నభ్యసింపవలెను. స్త్రీలు శూద్రులు మున్నగువారు తమ దేశభాష నభ్యసించి అందలి యుత్తమ గ్రంథములు జదువవలెను.

42. నను—పూర్వకాలే క్షత్రియప్రభుభిర్యథావర్ణం యథాశ్రమఞ్చ ప్రజానాం పరిపాల్యమానత్వాద్ద్విజై ర్వేదవేదాఙ్గాద్యధ్యయనమేవ కృతమ్, స్వధర్మస్థైస్సద్భిర్ద్విజైస్తత్కుటుమ్బస్య ప్రభుణా పరిపుష్టత్వాత్. ఇదానీన్తు హూణప్రభుభిర్యథేచ్ఛం పాల్యమానత్వాత్ప్రజానాం, ద్విజానాఞ్చస్వ

---

42. ప్ర:— పూర్వకాలమున క్షత్రియప్రభువులుండిరి. వారు వర్ణాశ్రమ ధర్మముల ననుసరించి ప్రజల నేలుచుండిరి. అపుడు బ్రాహ్మణులు వేదవేదాంగముల క్షుణ్ణముగ జదువుచుండిరి. వారి కుటుంబ రక్షణమును ప్రభుత్వమే చూచుచుండెను. ఇప్పు డాంగ్ల విద్యాధికులైన ప్రభువులు తమ యిష్టానుసారముగ పరిపాలించుటచే ద్విజులకు దమవృత్తిలో కుటుంబ పోషణము దుర్లభమైపోయెను. కావున వారు కుటుంబపోషణార్థమై హూణవిద్యాభ్యాస మొనర్చుటలో దప్పేమిగలదు ?

ఉ:—జీవనము జరుగనియెడల శాస్త్రములు నిర్ణయించిన యాపద్ధర్మము నాశ్రయింపవలెనుగాని నిషిద్ధకర్మము లొనర్చి జీవింపరాదు. బ్రాహ్మణుని వృత్తినిగూర్చి మనుస్మృతి యిట్లు తెలుపుచున్నది, (1) ఋతము. (2) అమృతము. (3) మృతము. (4) ప్రమృతము. (5) సత్యానృతము. ఈయైదు వృత్తులు బ్రాహ్మణునకు జీవనార్థమై విధింపబడినవి. ఇందు మొదటివృత్తివలన జీవనము జరుగనియెడల రెండవవృత్తి—

వృత్తిసత్త్వే కుటుంబపోషణాసిద్ధేః ద్విజై రవ్యవశ్యాం పూరాణభాషాధ్యేతవ్యైవ-ఇతి చేదుచ్యతే.

43. శ్లో॥ ఋతామృతాభ్యాం జీవేత్తు మృతేన ప్రమృతేన వా।
సత్యానృతాభ్యామపి వా న శ్వవృత్త్యా కదాచన॥
ఋతముఞ్ఛశిలం జ్ఞేయమమృతం స్యాదయాచితమ్।
మృతన్తు యాచితం భైక్షం ప్రమృతం కర్షణం స్మృతమ్॥
సత్యానృతన్తు వాణిజ్యం తేన చైవాపి జీవ్యతే।
సేవా శ్వవృత్తిరాఖ్యాతా తస్మాత్తాం పరివర్జయేత్॥

---

దానిచే జరుగనిపక్షమూడవది, అపుడును దుర్లభమైన నాలవది, కావున్న నైదవది యిల్లెద్దియే నొక్క-దానిని స్వీకరింపవలెను.

43 ఋతము = ఉంఛవృత్తి లేక శిలవృత్తి (రోళ్ళ వద్దగాని పొలములోగాని యజమాని గింజలదీసికొని పోయిన పిమ్మట నొక్కొ-కగింజ నేరికొనుట) ఇది యుత్తమవృత్తి.

2 అమృతము = అయాచితముగ లభించిన దానితో జీవించుట ఇదిమధ్యమము.

3 మృతవృత్తి = యాచించి జీవించుట ఇదియధమము.

పై దెల్పిన మూడువృత్తులు బ్రాహ్మణునకుస్వధర్మమే పై వృత్తులతో జీవికానిర్వాహణము జరుగనిపక్షమున నీ క్రింది వైశ్యవృత్తుల నవలంభింపనచ్చును. అవియెవ్వియన—

4 ప్రమృతము = వ్యవసాయము

ఇతి మనువచనాద్రాజసేవయా కుటుంబపోషణార్థం హూణ
విద్యాభ్యాసం ద్విజో న కుర్యాదేవ. రాజసేవాయాః స్వక
ర్మాచరణస్య చ బలవాన్హి విరోధః కాకోలూకయోరివ.

44. నను—ధనార్జనార్థం హూణవిద్యాభ్యాసః కర్త
వ్య ఏవద్విజస్యేతిచేత్—తర్హి కామార్థం విధవావివాహోపి
కర్తవ్య ఏవ. న హి ద్విజైర్ధనమార్జనీయమ్, కిన్తు ధర్మ
ఏవ.

తథా చ మనుః—

---

5 సత్యానృతము = వ్యాపారము.

ఈ రెంటిలో మొదటిపక్షము వ్యవసాయమని తెలియవలెను.
ఏపరిస్థితియందైనను 'శ్వవృత్తి అనగా సేవకవృత్తి'—నాశ్ర
యింపరాదని మనుస్మృతి చెప్పుచున్నది. కావున హూణ
విద్యాభ్యాసముగాని, తన్మూలమున రాజసేవగాని దూష్య
ములే యైయున్నవి. శాస్త్రవిహిత ధర్మముల ద్వారమున
జీవనము జరుగదని భయములేదు. రాజసేవలో ప్రవేశించిన
యెడల స్వధర్మము నాచరించుట దుర్లభము. స్వధర్మము,
రాజసేవ ఇవి కాకి గుడ్లగూబలవలె సహజవైరము గల్గినవి.

44. ధనములేనిదే యెవరును జీవింపజాలరు. ఇక్కా
లమున హూణవిద్యాభ్యాసము లేనిది ధనము లభింపదు.
కావున ద్విజులు హూణవిద్యాభ్యాసముచేయక తప్పదందురా?
అట్లైన కామోపశమనమునకై విధవా వివాహముగూడ

శ్లో॥ కుసూలధాన్యకో వా స్యాత్కుమ్భధాన్యక ఏవ వా।
త్ర్యైహైహికో వాపి భవేదశ్వస్తనిక ఏవ వా॥
చతుర్ణామపి చైతేషాం ద్విజానాం గృహమేధి నాం।
జ్యాయాన్పరః పరో జ్ఞేయో ధర్మతో లోకజిత్తమః॥
ఇతి; "నేహేతార్థాన్ప్రసజ్గేన న విరుద్ధేన కర్మ" ణేతి చ.

---

కర్తవ్యమే. ఇది సమంజసముకాదు. ద్విజు లార్జింపదగినది ధనముగాదు; ధర్మము.

మనుస్మృతి యిట్లుచెప్పుచున్నది:—

గృహస్థుడైన బ్రాహ్మణు డెంతధనము చేర్చుకొనవచ్చుననగా—

1 కుసూలపరిమిత ధాన్యము అనగా 3సం॥ సరిపోవు గింజలు. ఇంతకుమించి నిలువజేయరాదు.

2 కుంభిపరిమిత ధాన్యము అనగా 6 నెలలకు సరిపోవు గింజలు. పూర్వముకన్న ఇతడు శ్రేష్ఠుడు.

3. మూడుదినముల ధాన్యము. ఇతడింకను శ్రేష్ఠుడు

4 రాత్రికిమాత్రము సరిపోవుధాన్యము. ఇతడందరిలో శ్రేష్ఠుడని గ్రహించవలెను. దీనినిబట్టి బ్రాహ్మణుడు ధనికుడుగా నుండుటకు శాస్త్రమంగీకరించుటలేదని తెలియుచున్నది. అతడు ధర్మముచేతనే లోకమును జయింపవలెను.

కావున నేవిధముగ జూచినను హూణవిద్యాభ్యాసము తగదని తెలియవలెను.

45. నన్వేవమయుక్తోఽపి హూణవిద్యాభ్యాసో ధనసఞ్చయార్థం, కామార్థం విధవావివాహో యుక్త ఏవేతి చేన్నైవమ్-

శ్లో॥ నాస్తి స్త్రీణాం పృథగ్యజ్ఞో న వ్రతం నాప్యుపోషితమ్।
పతిం శుశ్రూషతే యేన తేన స్వర్గే మహీయతే॥
పాణిగ్రాహస్య సాధ్వీ స్త్రీ జీవతో వా మృతస్య వా।
పతిలోకమభీప్సన్తీ నాచరేత్కిఞ్చిదప్రియమ్॥
కామన్తు క్షపయేద్దేహం పుష్పమూలఫలైశ్శుభైః।
తు న మాపి గృహ్ణీయాత్పత్యౌ ప్రేతే పరస్య తు॥

---

45. అర్థార్జనమునకై హూణవిద్యాభ్యాసము లేకుండుగాక — కామమునకై విధవా వివాహముచేయుట తగునందురేమో. అదియు కూడదు. స్త్రీప్రవర్తనమును గూర్చి మనుస్మృతి యిట్లు తెల్పుచున్నది.

“స్త్రీలకు వేరుగా యజ్ఞముగాని వ్రతముగాని ఉపవాసముగాని లేదు. పతిసేవయే వారాచరింపదగిన ధర్మము. దానివలననే వారికి స్వర్గసౌఖ్యములభించును. పతి జీవించినంతకాల మాతనికిష్టముగానిపని సేయకమెప్పించి, అతడు మరణించినపిమ్మటగూడ నాతనిలోకమునకే తానును జేరగోరుచు సాధువర్తనముగల్గి యాతనికి ప్రియమైనవిధముగ వర్తింపవలెను. కందమూల ఫలములదినుచు దేహమును తగ్గించుకొనవలెను. పరపురుషుని పేరుగూడ తలచరాదు.

ఆశీతామరణాత్ క్షాన్తా నియతా బ్రహ్మచారిణి।
యో ధర్మ ఏకపత్నీనాం కాఙ్క్షన్తి తమనుత్తమమ్॥
అనేకాని సహస్రాణి కుమారబ్రహ్మచారిణామ్।
దివం గతాని విప్రాణా మకృత్వా కులసన్తతిమ్॥
మృతే భర్తరి సాధ్వీ స్త్రీ బ్రహ్మచర్యే వ్యవస్థితా।
స్వర్గం గచ్ఛత్యపుత్రాపి యథా తే బ్రహ్మచారిణః॥
* అపత్యలోభాద్యా తు స్త్రీ భర్తార మతివర్తతే।
సేహ నిన్దామవాప్నోతి పరలోకాచ్చ హీయతే॥

---

జీవితాంతమువఱకు బ్రహ్మచర్యవ్రతమూని నియమబద్ధురాలై ప్రవర్తింపవలెను. ఉత్తమోత్తమమైన పాతివ్రత్యధర్మమును గాంక్షించుచున్నదై జీవితశేషము గడుపవలెను. అటులయిన వంశవిచ్ఛేదమై పుణ్యలోకము కలుగుటెట్లని సంశయింపవలదు. పూర్వము వేలకొలది బాలబ్రహ్మచారులు వంశాంకురముల నిలుపక జీవితమంతయు వ్రతనియమముతోడనే గడపి, స్వర్గలోకమును జేరిరి. ఇట్లే సంతానరహితలైన పతివ్రతలు కూడ బ్రహ్మచర్యవ్రతమూని జీవితము గడపినచో స్వర్గధామము జేరుదురు.

* సంతానమునందాశగల్గి యే వితంతువు భర్తనతిక్రమించునో ఆమె యీలోకమున నిందల పాలగుటయేగాక పుణ్యలోకముల గూడ నందుకొనజాలదు. హిందూమతమున సంతానమనిన అగ్నిసాక్షిగ వివాహమాడిన దంపతులకు జనించినది

నాన్యోత్పన్నా ప్రజా స్త్రీహ న చాప్యన్యపరిగ్రహే।
న ద్వితీయశ్చ సాధ్వీనాం క్వచిద్భర్తోపదిశ్యతే॥
వ్యభిచారాత్తు భర్తుః స్త్రీ లోకే ప్రాప్నోతి నిన్ద్యతామ్।
సృగాలయోనిం ప్రాప్నోతి పాపరోగైశ్చ పీడ్యతే॥
ఇతి మనువచనేభ్య స్తస్యాయుక్తత్వాత్.

46. ఏవం యుక్తాయుక్తవివేకజ్ఞానస్య శ్రుతిస్మృత్యా ద్యభ్యాసాధీనత్వాద్ద్విజః శ్రుతిస్మృత్యాదివిద్యా ఏవాభ్య సేత్.

శ్లో॥ యోఽనధీత్య ద్విజో వేద మన్యత్ర కురుతే శ్రమమ్।
స జీవన్నేవ శూద్రత్వ మాశు గచ్ఛతి సాన్వయః॥

---

మాత్రమే సాధ్వీమణులకు రెండవభర్తఏ పరిస్థితియందును శాస్త్ర ముచే జెప్పబడలేదు. స్త్రీ పరపురుషగామిని యైనచో నీజన్మ మున నిందితురాలగుటయు, జన్మాంతరమున నక్క కడుపున బుట్టి గొప్పరోగములచే బాధపడును. ఈ విధముగ మను స్మృతి విధవా వివాహమును నిషేధించెను.

46. పై విధమగు యుక్తాయుక్తవివేకము శ్రుతిస్మృ తుల నభ్యసించినగాని కలుగదు. కావున ద్విజుడు శ్రుతిస్మృ త్యాది విద్యలనే యభ్యసింపవలెను.

“ఏ విప్రుడు వేదాధ్యయనము జేయక యితరవిద్య లందు బరిశ్రమ మొనర్చునో, అతడు తన వంశస్థులతో సహా

ఇతి మను వచనాద్ద్విజస్య తావద్వేదాధ్యయనం ముఖ్యమ్.
పశ్చాత్తు తదర్థబోధాయ వ్యాకరణాదిక మభ్య సేత్.

47. ననుー వేదవేదాఙ్గాది షు ద్విజస్యైవాధికారః, స్వదేశభాషాగ్రన్థేష్వేవ స్త్రీశూద్రాదీనామధికార ఇతి-న దేతదాస్తామ్; గాన్ధర్వే కః పునరధికారీ?
అత్రోచ్యతే:- గాన్ధర్వం త్రివిధమ్. నృత్తం-గీతం-వాదిత్ర ఞ్చేతి. అభినయనామకో గాత్రవిక్షేపో నృత్తమ్; ధ్వనిమయస్యాక్షరమయస్య వా గానం గీతం; మృదఙ్గాది నాదనం వాదిత్రమితి వివేకః.

---

యీ జన్మమునసే శూద్రత్వము బొందునని మనుస్మృతి తెల్పుచున్నది గాన ద్విజునకు వేదాధ్యయనము ముఖ్యమైనది. పిమ్మట దానియర్థము గ్రహించుటకు వ్యాకరణాది శాస్త్రముల నభ్యసింపవలెను.

47. వేదవేదాంగాదివిద్యలకు ద్విజులు,స్వదేశభాషలకు స్త్రీ శూద్రులును అర్హులనుమాట యటుండనిమ్ము. సంగీత శాస్త్రమున కర్హులెవరందురా? వినుడు?
సంగీతము మూడువిధములు:- (1) నృత్తము (2) గీతము. (3) వాదిత్రము .

1. శరీరముతో గావించెడి అభినయము (నృత్తము.)
2 రాగమునుగానిపాటలగానికంఠముతో బాడుట (గానము)
3. మృదంగము మొదలగువానినివాయించుట(వాదిత్రము).

48. ఏతేషు త్రిష్వపి న ద్విజస్యాధికారః, నృత్తాది కరణేన ద్విజస్యాపాఙ్క్తేయత్వప్రాప్తేః. తథా హి—
భారతే:—
శ్లో॥ గాయకస్సర్వవిక్రయీ వార్ధుషికో గాయకస్సర్వవిక్రయా।
కుశీలవో దేవలకో నక్షత్రైర్యశ్చ జీవతి॥ ఇతి॥
మనుస్మృతౌ:—
శ్లో॥ కుశీలవోఽవకీర్ణీ చ వృషలీపతిరేవ చ।
ఇతిదర్శనాత్.

---

48. పై దెల్పిన మూడువిధములగు సంగీతమందును ద్విజులకు నధికారములేదు. నృత్తగాన వాద్యములజేయు ద్విజుడు పంక్తిబాహ్యుడు (అనగా నతనితోగూడ నొక్క పంక్తియందు భోజనము చేయరాదు.) అని శాస్త్రము తెల్పుచున్నది. అపాంక్తేయులనుగూర్చి భారతము—మనుస్మృతి యిట్లు చెప్పుచున్నవి.
భారతము:—"గాయకుడు,సర్వపదార్థముల విక్రయించువాడు, వడ్డీతో జీవించువాడు, అర్చకత్వమున జీవించువాడు,జ్యోతిషముతో జీవించువాడు వీరు పంక్తిబాహ్యులు.

మనుస్మృతి:— "సంగీతపాఠకుడు, బ్రహ్మచర్యదీక్షవహించి భ్రష్టుడైనవాడు. రజస్వలయైన కన్యను వివాహమాడిన వాడు వీరు పంక్తిబాహ్యులు.

49. స్త్రీష్వపి వేశ్యాదీనామేవాధికారో న ద్విజస్త్రీణామ్— "మునినా భరతేన యః ప్రయోగో భవతీష్వప్సరసాశ్రయో నిబద్ధ" ఇతి దేవవేశ్యాప్రతివచనాత్. ఇతి.

50. వస్తుతస్తు నృత్యాద్యుదరార్థం నిషిద్ధమితి శ్రీధరస్వామివచనాత్ – యే నృత్యాదిత్రయం జీవనార్థం విదధతి తే ద్విజా ఏవాపాఙ్క్తేయాః. యే పునర్భగవద్భక్త్యా భగవత్ప్రీత్యర్థం కుర్వతే తే ద్విజా

---

49. ప్ర:— పురుషులమాట సరేసు. స్త్రీలందఱు సంగీత మభ్యసింపవచ్చునా ?

ఉ:— స్త్రీలలోగూడ వేశ్యలు మొదలైనవారుమాత్రమే సంగీతము నేర్వవలెను. ద్విజాతి స్త్రీలకు పనికిరాదు. ఒక యప్సరస వేశ్యాంగనలతో నిట్లనెను "భరతమహర్షి శృంగారాద్యష్టరసముల కాశ్రయమైన గాంధర్వమును మీకొఱకై నిర్మించెను." ఈ వాక్యముచే గాంధర్వము వేశ్యలకై నిర్మింపబడినట్లు తెలిసినది.

50. అట్లయినచో శ్రీత్యాగరాజస్వామి మున్నగు మహాభక్తులుగూడ నపాంక్తేయులగుదురా ? యని సందియము కలుగవచ్చును. ఇందు యథార్థమేమనిన— సంగీతము దరపోషణమునకై నిషేధింపబడినదని శ్రీధరస్వామిచెప్పెను. ఏ ద్విజులు జీవనార్థమై సంగీత మభ్యసింతురో వారు అపాంక్తేయులు. ఎవరు భక్తిచే భగవంతుని మెప్పించుటకై సంగీత

నైవాపాఙ్క్తేయాః. అత ఏవ శివనారదహనూమ
దాదిభిర్నృత్యాదికం విధీయత ఇతి పురాణాదిషుదృశ్యతే.
ఏవం ద్విజస్త్రీభిరపి భగవద్భక్త్యా భగవత్ప్రీత్యర్థం గానం
విధేయమేవ. నృత్తవాదిత్రే తు న విధేయే, సరస్వత్యాది
కులస్త్రీభిర్గానమాత్రస్యైవ విహితత్వాదర్శనాత్, ఇతి.

51. ఏవం జీవనార్థం వైద్యకం కుర్వన్తోఽపి ద్విజా
అపాఙ్క్తేయా ఏవ— "చికిత్సకాన్దేవలకా" నితి మనువచ
నాత్. యే పునరాయుర్వేదమధీత్య పరోపకారార్థమనిన్ది
తాం చికిత్సాం కుర్వన్తి తే ద్విజాః పాఙ్క్తేయా ఏవ.

---

మభ్యసింతురో అట్టి ద్విజులకు దోషములేదు. కావుననే
శివుడు. నారదుడు హనుమంతుడు నృత్యము జేయుదురని
పురాణములు దెల్పుచున్నవి. ఇట్లే ద్విజులలో స్త్రీలుకూడ
భగవత్ప్రీతికై గానము నేర్వవచ్చును. కాని నృత్తవాదిత్ర
ముల నేర్వరాదు; ఏలయన సరస్వతి మున్నగు కులాంగనలు
గానమును మాత్రమే స్వీకరించిరి.

51. ఇట్లే జీవనార్థమై వైద్యముజేయు ద్విజులుగూడ
నపాంక్తేయులే "చికిత్సకాన్ దేవలకాన్" (వైద్యుల-పూ
జారులు మొ॥) అనెడి మనువచనము దీనికి ప్రమాణము.
ఎవరు పరోపకారమునకై ఆయుర్వేదము నభ్యసించి వైద్య
ము జేయుదురో వారికెట్టిదోషమును లేదు. చికిత్సనుగూర్చి
నింద యేలవచ్చెననగా "రసము" మున్నగు మహాపదార్థ

చికిత్సాయాం సన్నిహితత్వాచ్చ రసమారణాదిప్రయుక్తమ్.

52. యుద్ధస్య క్షత్రియధర్మత్వేన భూతదయాయా బ్రాహ్మణ ధర్మత్వేన చ విహితత్వాద్ధనుర్వేదాధ్యయనప్రయుక్తయుద్ధలక్షణఫలస్య రాజగామిత్వాన్న బ్రాహ్మణస్య ధనుర్వేదాధికారః.

53. వస్తుతస్తు ఆత్మరక్షార్థం ధనుర్వేదోపి ద్విజేనాధ్యేతవ్య ఏవ. తేన ప్రాణివధస్తు న విధేయః. తస్మాచ్ఛాస్త్రాచ్ఛిష్టాచారాద్వా యస్య యస్య యా యా విద్యా

---

ముల భస్మముచేయుటయే యిందుకు గారణము.

52. ధనుర్వేదమును బ్రాహ్మణు డధ్యయనము చేయకూడదు. ఏలయన నా విద్యచే నిర్వహింపదగిన యుద్ధము రాజులకు సంబంధించినది కావునధనుర్వేదమునకు క్షత్రియులే యర్హులు. భూతదయా ప్రధానులగు బ్రాహ్మణుల కందధికారము లేదు.

53. ప్ర:— అటులయిన నాత్మరక్షణమెట్లు?

ఉ:— ఆత్మ రక్షణమున కుపయోగించు నంతవఱకు బ్రాహ్మణుడు ధనుర్వేదము నభ్యసింపవచ్చును. కాని తన్మూలమున ప్రాణుల వధింపరాదు.

పై చెప్పినరీతి ఏయేవర్ణమున కేయేవిద్య నేర్వదగినదో శాస్త్రమును పెద్దల యాచారమునుబట్టి తెలిసికొని ఆయా

విహితా, తేవ తేన సా సాఽవశ్యమధ్యేతవ్యైవేతి నిష్కర్షః.

—:అథ విద్యాప్రయోజనాన్యుచ్యన్తే:—

54. శ్లో॥ మాతేవ రక్షతి పితేవ హితే నియుఙ్క్తే
కాన్తేవ చాభిరమయత్యపనీయ ఖేదమ్,
కీర్తిం చ దిక్షు వితనోతి తనోతి లక్ష్మీం
కిం కిం న సాధయతి కల్పలతేవ విద్యా.

55. శ్లో॥ కేయూరాణి న భూషయన్తి పురుషం
హారా న చన్ద్రోజ్జ్వలా
న స్నానం న విలేపనం న కుసుమం
నాలఙ్కృతా మూర్ధజాః।

---

వర్ణను లాయావిద్యల జదువవలెను.

—: విద్యవలన ప్రయోజనములు :—

54. విద్య తల్లివలె రక్షించును, తండ్రివలె హితకార్యములందు నియమించును, ప్రియురాలివలె కష్టముల నెడబాపి సుఖింపజేయును, నలుగడలగీర్తి వ్యాపింపజేయును, సంపదల సమకూర్చును అదియిదియన నేల? కల్పవృక్షమువలె సమస్తమగు నభీష్టముల నెరవేర్చును.

55. సువర్ణమయములగు కిరీటములు భుజకీర్తులు తళతళలాడు ముత్తెములపేర్లు పన్నీటిస్నానము ఘుమఘుమలాడు చందనపు మైపూతలు కురులందు పూలముడుపు మొదలైన శృంగారములు పురుషునకు వన్నె తెచ్చునవి కావు నిర్దుష్టమై

వాణ్యేకా సమలఙ్కరోతి పురుషం
యా సంస్కృతా ధార్యతే
క్షీయన్తే ఖలు భూషణాని సతతం
వాగ్భూషణం భూషణమ్ ॥

56. "స్వదేశే పూజ్యతే రాజా, విద్వాన్ సర్వత్ర పూజ్యతే"
"విద్యయా వినయోత్కృష్టః"
"విద్యయా చ విముచ్యతే"

శ్లో॥ విద్యా నామ నరస్య రూపమధికం
ప్రచ్ఛన్నగుప్తం ధనం
విద్యాబన్ధుజనో విదేశగమనే
విద్యా గురూణాం గురుః ।

---

ప్రజారంజకమైన వాక్కు ఒక్కటియే రాణింపజేయును. తక్కిన యాభరణము లన్నియు గొంత కాలమునకు క్షీణించును. 'వాక్కు' అనెడి భూషణముమాత్ర మెన్నటికిని చెడనివస్తువు.

56. రాజు, తన దేశమందుమాత్రమే గౌరవము బడయును. విద్యావంతు డేదేశము వెళ్ళినను అచట గౌరవింపబడును. విద్యయబ్బినకొలది పెద్దలయెడ వినయము హెచ్చుచుండును.— మోక్షమునకుగూడ విద్యయే కారణము.

మనుష్యునకు విద్యయే సౌందర్యమును దెచ్చిపెట్టును. రహస్యముగా దాచుకున్న ధనమువలె విద్య యుపకరించును. పరదేశములకు వెళ్ళినపుడు చుట్టమువలెగా వాడునది విద్యయే. గురువులకెల్ల గురుస్థానము వహించునది విద్యయే. విద్యవలన

విద్యా భోగకరీయశస్సుఖకరీ
విద్యా వివేకప్రదా
విద్యా రాజసుపూజితా న హి ధనం
విద్యావిహీనః పశుః॥

57. 'సద్విద్వానుపసేవ్యతామనుదినమ్'
'విద్యా జ్ఞానాయ భవతి'
'విద్యా వివాదా' యేతి తు—ఖలవిషయమ్.

---

నైహికసుఖము, కీర్తియు గల్గును. విద్యచే వివేకముగల్గును. మహైశ్వర్యసంపన్నులైన రాజులుగూడ విద్యనేగౌరవింతురు. ధనము నాదరింపరు. వేయేల? విద్యలేనివాడు పశువుతో సమానుడని చెప్పఁబడ్డును.

57. (శ్రీ) శంకరాచార్యులవారు మోక్ష సోపానములఁ బేర్కొనుచు "ప్రతిదినము సద్గుణ గరిష్ఠుడైన విద్వాంసుని సేవించు"టయు నొక కర్తవ్యముగ జెప్పినారు. విద్య వలన జ్ఞాన ముదయించుననియు దెల్పిరి.

ప్ర:— విద్యవలన వాదోపవాదములు పెరుగునుగదా!

ఉ:— దుర్మార్గుల నాశ్రయించినపుడే విద్య కా స్థితి గల్గుట. సన్మార్గులు వాదమును పెంచక సిద్ధాన్తము నన్వేషింతురు.

ప్ర:— విద్య యెవరియొద్దనున్నను సేవింపవలదా?

ఉ:— దుర్మార్గునియొద్ద విద్యయున్నను అతని దూర

'దుర్జనః పరిహర్తవ్యో విద్యయాఽలఙ్కృతోఽపి సన్,
మణినా భూషితస్సర్పః కిమసౌ న భయఙ్కరః॥'

ఇతి వచనాత్ఖలస్య విద్యా దోష ఏవ, న తు గుణః.

58. విద్యాసు చాధ్యాత్మవిద్యోత్తమా – 'అధ్యాత్మ విద్యా విద్యానా' మితి గీతావచనాత్. అనాత్మవిద్యాసు చ వేదవిద్యోత్తమా—వేదస్యాపౌరుషేయత్వేన స్వతఃప్రమాణత్వాత్. అనయా చ యజ్ఞయాగాదికర్మాణి ప్రతిపాద్యన్త ఇతి వేదాధ్యయనస్య యజ్ఞాద్యనుష్ఠానం ఫలమ్, తస్య చ స్వర్గాదిః. 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజే' తేత్యాదిశ్రుతేః. అతఏవ 'త్రైగుణ్యవిషయా వేదా' ఇతి గీతం భగవతా.

---

ముగ నుంచదగినవాడే. ఎట్లన–అమూల్యమైనమణి శిరస్సున నలరారుచున్నను సర్పము భయంకరమైనదియే. కావున దుర్జనునకు విద్య ప్రమాదకరమే కాని ప్రయోజనకారికాదు.

58. విద్యలలో వేదాంతవిద్య ఉత్తమము. 'అధ్యాత్మ విద్య నా స్వరూప' మని భగవానుడు గీతలో వెల్లడించెను. తక్కిన విద్యలలో వేదవిద్య ఉత్తమము. అది మానవరచితముగాక స్వతస్సిద్ధ ప్రమాణమైయుండుట అందుకు గారణము. వేదము జదివినందుకు దానిలో జెప్పబడిన యజ్ఞాదికర్మముల జేయుట ఫలము. దానికి స్వర్గముఫలము. జ్యోతిష్టోమ యాగము వలన స్వర్గము లభించునని శ్రుతివాక్యము తెల్పుచున్నది. భగవద్గీతయు త్రిగుణములకులోబడిన సర్వకర్మములు వేదమందు నిరూపింపబడినట్లు నుడువుచున్నది.

59. వేదాఙ్గేషు చ వ్యాకరణం ముఖ్యమ్, తస్యరక్షో హాగమలఘ్వసన్దేహాః ప్రయోజనాని. "ఏకశ్శబ్దస్సమ్యగ్జ్ఞాత స్సుప్రయుక్తస్స్వర్గే లోకే కామధుగ్భవ" తీతి శ్రుతేః స్వర్గ ప్రాప్తిశ్చ.

60. ఛన్దశ్శాస్త్రస్య చ యతిభఙ్గాదిదోషరహిత శ్లోకమయసత్కావ్యనిర్మాణం ఫలమ్ కావ్యం చ—"కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే। సద్యః పర నిర్వృతయే కాన్తాసమ్మితతయోపదేశయుజే॥ ఇతి యశ

---

59. వేదాంగములైన శాస్త్రములలో వ్యాకరణ శాస్త్రము ముఖ్యమైనది. దానిచే శబ్దమును నిర్దుష్టముగను నిస్సందేహముగను ఉచ్చరింపవచ్చును. నిర్దుష్టమై బాగుగ దెలిసికొనబడిన ఒక్క సుశబ్దమును చక్కగా ప్రయోగించిన చో దానివలన స్వర్గము ప్రాప్తించునని శ్రుతిమాత బోధించు చున్నది.

60. ఛన్దశ్శాస్త్రము వలన యతిభంగము మున్నగు పద్యదోషముల దెలిసికొని నిర్దుష్టమగు కావ్యమును రచించు సామర్థ్యము కలుగును. కావ్యమువలన నిహమందు గీర్తియు ధనమును లభించును. మఱియు లోకవ్యవహారము దెలియును. అమంగళములు నశించును. కావ్యము రచించిన వెంటనే లేదా వినినవెంటనే మహానందము కలుగును. మఱియు కావ్యము మానవునకు హితమైన విషయములను ప్రియురాలి

ఆద్యర్థకం భవతి.

61. కావ్యలక్షణఞ్చ "అదోషౌ సగుణౌ సాలఙ్కారౌ శబ్దార్థౌ కావ్య" మితి పూర్వైరుక్తమ్ తతః కావ్యనిర్మాణాయాలఙ్కారశాస్త్రాధ్యయనం చ కర్తవ్యమ్.

62. లక్ష్యలక్షణాతివ్యాప్త్యవ్యాప్త్యనుమానవ్యభిచారాదిపదార్థజ్ఞానం న్యాయశాస్త్రాధ్యయనస్య ఫలమ్.

---

వలె మనసున కెక్కునటుల బోధించును.

61. శ్రుతికటుత్వము నేయార్థత వ్యాకరణవిరోధము మొదలైన దోషములు లేనట్టియు, రసానుగుణపదబంధము, స్ఫుటముగా నర్థమగుట, సుశబ్దత మున్నగు గుణములు గల్గినట్టియు, ఉపమ-ఉత్ప్రేక్ష-రూపకము-దృష్టాంతము నాదిగా గల యలంకారములు గల్గినట్టియు శబ్దార్థముల సంపుటి కావ్యమని ప్రాచీనులు కావ్యలక్షణము జెప్పిరి. అట్టికావ్యమును రచింపవలెనన్న అలంకారశాస్త్ర మభ్యసింపవలెను.

62. న్యాయశాస్త్రము జదివినయెడల ఈ పదార్థమునకిది లక్షణము — దానికిది లక్ష్యము; ఇటుల లక్షణము జెప్పినయెడల నీ లక్షణ మింకొక వస్తువునందుగూడ గనుపించిన నతివ్యాప్తి దోషమనియు, ఆజాతికి జెందిన యొకపదార్థములో లక్షణము సరిపోనియెడల నవ్యాప్తి దోషమనియు, ఒకకారణముచు బట్టి కార్యమునూహించుట యనుమితియనియు, నా కారణము మఱియొకకార్యమునకు వర్తించునెడల వ్యభిచారమనియు నీకిన్నమగు విజ్ఞానము లభించును.

63. జ్యోతిషస్య ఫలం భావికల్యాణాదిజ్ఞానలక్షణం విదితమేవ.

64. నిరుక్తస్య వేదార్థావబోధః ఫలమ్

65. శిక్షాయాస్తు స్వరదోషాదిరాహిత్యేన వేదాధ్యయనమేవ ఫలమ్. "మన్త్రో హీనస్స్వరతో వర్ణతో వా మిథ్యాప్రయుక్తో న తమర్థమాహ। స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్రశత్రుః స్వరతోఽపరాధా" దితి స్వరదోషాదేరధ్యయనగతస్య యజమానహింసకత్వాత్.

66. కల్పస్య తు యజ్ఞాదిప్రయోగపరిజ్ఞానం ఫలమ్.

---

63. జరుగబోయెడి శుభాశుభముల గుర్తించుట జ్యోతిషమునకు ఫలము.

64. వేదార్థవిజ్ఞానము నిరుక్త శాస్త్రమునకు ఫలము.

65. శిక్షా శాస్త్రమునకు స్వర దోషాదులు లేకుండ వేదోచ్చారణ మొనర్చుట ఫలము. ఒకమంత్రమునుచ్చరించునపుడు స్వరలోపముగాని వర్ణలోపముగాని రాకూడదు. అట్టి లోపము కల్గినయెడల మంత్రార్థము మారిపోవును. తన్మూలమున నుచ్చరించినవానికికీడుగల్గును. పూర్వ మొకడు ఇంద్రుని జంపగల కుమారుడుకలుగవలెనని హోమ మొనర్చుచుండెను. హోమమంత్రములో నొక్కస్వరము తప్పుగా బల్కినందున నాతడింద్రునిచేత జంపబడెనని శ్రుతిదెల్పుచున్నది.

66. కల్పము జదువుటచే యజ్ఞాదికర్మల నెట్లుజరుపవలెనో తెలియును.

67. యద్యపి వేదోక్తఏవార్థః పురాణైరుచ్యతే, తథాపి—"యద్వేదాత్ప్రభుసమ్మితాదవగతం శబ్దప్రధానా చ్చిరం, యచ్చార్థప్రవణాత్పురాణవచనాదిష్టం సుహృత్స మ్మితాత్। కాన్తాసమ్మితయా యయా సరసతామాపాద్య కావ్యశ్రియా। కర్తవ్యే కుతుకీ బుధో విరచితస్తస్యై స్పృహాం కుర్మహే" ఇతి విద్యానాథవచనాత్పురాణం సుహృదివ కర్తవ్యమర్థం బోధయతి, వేదస్తు రాజేవాజ్ఞాపయతీతి పురాణం సార్థకమేవ.

68. "న పరదారాన్ గచ్ఛే" దితి వేదోక్తమర్థం హి పరదారాభిసక్త్యేన రావణాసురాదయో నాశమాపురితి

---

67. పురాణములు వేదార్థమునే దెల్పుచుండ మఱల బురాణములజదువ నెందులకనిన వేదము రాజువలె శాసించిన విషయమునే పురాణము స్నేహితునివలె బోధించును గాన నదియు జదువదగినదియే. ఈ విషయమున విద్యానాథుని వచనములు గమనింపదగినవి—

"ఏ ధర్మమును వేదము ప్రభువువలె శాసించునో, ఆధర్మమునే పురాణములు మిత్రునివలెయుక్తియుక్తముగా బోధించును, కావ్యములుసైత మాధర్మమునే ప్రియురాలివలె మధురోక్తులతోవివరించిఅందుమానవుల కాసక్తికలుగజేయును." ఎట్లన—

68. 'పరస్త్రీల జేరరాదు' అనెడి వేదవాక్యమును తీసికొని 'పరస్త్రీకాంక్షయే రావణాసురుని సమూలముగ

పురాణం బోధయతి. ఏవఞ్చ పురాణశ్రవణస్య సదృష్టాన్తం హితాహితపరిజ్ఞానం ఫలమ్.

69. ధర్మశాస్త్రస్య తు ధర్మాధర్మపరిజ్ఞాన మధర్మాన్నివృత్తిః, ధర్మే ప్రవృత్తిః, ప్రామాదికస్య జన్మాన్తరీయస్య వాఽధర్మస్య ప్రాయశ్చిత్తాచరణాన్నివృత్తిరిత్యాదయో బహవోఽర్థాః.

70. ఆయుర్వేదస్య శరీరారోగ్యం ఫలమ్—'శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్'. ధనుర్వేదస్య శరీరరక్షణం

---

నాశనముజేసె' నని యుట్టి యుపాఖ్యానములతో పురాణము వేదధర్మమును జక్కగా బోధించును. పురాణముల వినుటచే హితాహిత పరిజ్ఞానము దృష్టాంతసహితముగా దెలియును.

69. ధర్మశాస్త్రమువలన నిది ధర్మము ఇయ్యది యధర్మమని తెలిసి, ధర్మములో ప్రవృత్తి, అధర్మము నుండి నివృత్తియు గలుగును, మఱియు పొరబాటున జరిగినపాపములకు జన్మాంతరములో జరిగిన పాపములకును ప్రాయశ్చిత్తమాచరించి దానిని తొలగించుకొనుటయు సంభవించును.

70. ఆయుర్వేద విజ్ఞానమునకు శరీరారోగ్యము ప్రయోజనము. పుణ్యము సంపాదించుటకు మొట్టమొదటి సాధనము శరీరముగదా! ధనుర్వేద పరిజ్ఞానమునకు ఫలము శరీరరక్షణము. సంగీతశాస్త్రము భుక్తినొసంగును. అది భగవత్పరమైనచో ముక్తినొసంగును. అర్థశాస్త్రమునకు

ఫలమ్, గాన్ధర్వస్య భగవత్పరస్య భుక్తిర్ముక్తిశ్చ ఫలమ్. అర్థశాస్త్రస్య తు ధనార్జనమితి పృథగ్విద్యాఫలవివేకః.

71. కిఞ్చ గాన్ధర్వస్య స్వహృదయానన్దనం పరహృదయానన్దనఞ్చ ఫలమ్— "శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణీ" ఇతి వచనాత్. న హి పురాణాదిశ్రవణమివ సఙ్గీతశ్రవణం కతిపయజనానన్దకరమ్, ఏవం సర్వానన్దకరత్వాదేవ గానం భగవత్ప్రియమ్, భగవతస్సర్వాత్మకత్వాత్. అతఏవ సామగానలోలో భగవానిత్యుచ్యతే. ఏవం గాన

---

ఫలము ధనార్జనము. ఈవిధముగ నాయావిద్యలకు ఫలితములు నెఱుంగవలెను.

71. గాంధర్వమున మాత్ర మొక విశేషము కలదు. ఎద్దియనగా—అది తన హృదయమును, అన్య హృదయమును ఆనందపరచును. సంగీతమువలన నానందింపని వారుండరు. శిశువులు పశువులు పాములుగూడ గానరస మాధుర్యమును గ్రోలగలవని పెద్దలు వచింతురు. ఇది పురాణమువలె కొందఱకు మాత్రమే ప్రియమైనదికాదు. సర్వానందకరమైనందున నే యిద్ది భగవంతునకు ప్రియమైనది. భగవంతుడు సర్వాంతర్యామి కదా! ఆతనికి గానముప్రియమగుట సామగానలోలుడని వర్ణింపబడెను. సామవేదము సంగీతమయమగుటచే నది సర్వోత్తమమయ్యెను. 'వేదములలో నేను సామవేదస్వరూపుడనని భగవానుడు గీతలో వెల్లడించెను

మయత్వాదేవ సామవేదస్సర్వవేదోత్తమః— వేదానాం సామవేదోఽస్మీతిభగవద్గీతావచనాత్. తస్మాత్సర్వేషు గానేషు సామగానముత్తమమ్. తరఙ్గాదిగానం తు మధ్యమమ్, త్యాగరాజాదికృతకృతిగానస్తు అధమమ్, అన్యత్త్వనరధమాధమమితి వివేకః.

72. ఏషు చ — సామగానే ద్విజ ఏవాధికరోతి. తరఙ్గగానేపి ద్విజ ఏవ, ద్విజస్త్రియశ్చేతి కేచిత్. ఇతరయోస్తు సర్వేప్యధికారిణ ఏవ.

73. గానే చ ముఖ్యం కరణం వీణా. వేణ్వాదయస్త్వముఖ్యాః.

74. అథ యాని తు కుణ్డలకరణ కాష్ఠతక్షణ భూ

---

కావున గానములలో సామగానముత్తమము. శ్రీకృష్ణలీలా తరంగాదులు మధ్యమము. త్యాగరాజాదికృతులు అధమము, తక్కినవి అధమాధమములు.

72. సామగానమొనర్చుటకు ద్విజుడొక్కడే యధికారి. తరంగాదులు పాడుటకును ద్విజులే యధికారులు. ద్విజస్త్రీలుగూడ పాడవచ్చునని కొందఱి యభిప్రాయము. తక్కినవి గానముసేయుట కందరూ అధికారులే.

73. గాన సాధనములలో ముఖ్యమైనది వీణ. పిల్లనగ్రోవి మున్నగునవి యముఖ్యములు.

74. ఇక సొమ్ములుజేయుట — కట్టెలు చెక్కుట —

విలేఖనాదీని కర్మాణి, తాని న విద్యాః, కిన్తు కలా ఏవ. తేషు చ యస్య యస్య యద్విహితం స స తత్కుర్యాత్. యథా రథకార ఏవ రథమ్. కృషీవలశ్శూద్రాదిరేవ కృషిమ్. బ్రాహ్మణస్తు దరిద్రః కృషిమన్యేన కారయేత్. "హాలాన్తం బ్రహ్మవర్చస" మితి న్యాయాత్స్వయం న కుర్యాత్.

75. చణ్డాల ఏవోపానహౌ, కులాల ఏవ ఘటమిత్యాది. పాకస్తు సర్వే కుర్యుః.

76. బ్రాహ్మణస్యవాగ్బలం, క్షత్రియస్య బాహు

---

భూమిదున్నుట మున్నగుపనులు విద్యలలో జేరవు. అవి కళలలో జేరును. వానిలో నేయేవృత్తి యెవరికి విధింపబడెనో వారు దాని నవలంబింపవలెను. కంసాలియే బండ్లు చేయవలెను. శూద్రులే వ్యవసాయము చేయువలెను. బ్రాహ్మణుడు భుక్తిజరుగనప్పుడు వ్యవసాయము స్వీకరింప వచ్చును. కాని తానుచేయక అన్యులచే జేయింపవలెను. తానుస్వయముగ నాగలిపట్టి దున్నినయెడల బ్రహ్మవర్చస్సు నశించునని పెద్దలు నుడివిరి.

75. పాదరక్షలను పంచములే చేయవలెను. కుమ్మరియే కుండలు చేయువలెను. వంటమాత్రము అన్నికులముల వారు జేయవచ్చును.

76. విరాట్పురుషుని ముఖమునుండి బ్రాహ్మణులు, బాహువులనుండి క్షత్రియులు, ఊరువు (తొడల) నుండి

బలం, వైశ్యస్యోరుబలం, శూద్రస్య తు జఙ్ఘాబలమావశ్య
కమ్, "బ్రాహ్మణోఽస్య ముఖమాసీద్బాహూ రాజన్యః
కృత" ఇత్యాదిశ్రుతేః. అతఏవ విద్యయా బ్రాహ్మణో
వృద్ధః, క్షత్రియస్తు బలేన, వైశ్యో ధనేన, శూద్రస్తు
వయసేత్యుచ్యతే.

77. యస్మాదేవం విద్యాప్రధానం విప్రకులం తస్మా
ద్వేదవేదాఙ్గాదివిద్యాఽవశ్య మధ్యేతవ్యా విప్రైః. ఏతదర్థ
మేవాస్యోపనయనం విహితమల్పవయస్యేవ. "గర్భాష్టమే
బ్రాహ్మణ ముపనయీ" తేతి శ్రుతేః. ఏవముపనీతాయై
తద్విద్యోపదేష్టార మేవ విప్రమాచార్యమాహుః:—

---

వైశ్యులు, పాదములనుండి శూద్రులు జనించిరని తెలుపు
శ్రుతిననుసరించి ఆయాజాతులవారి కాయా బలమావశ్యక
ము. అనగా—బ్రాహ్మణులకు వాగ్బలము, క్షత్రియులకు
బాహుబలము, వైశ్యులకు ఊరుబలము, శూద్రులకు పిక్కబ
లము ఆవశ్యకమని తెలియవలెను.

77. ఇటుల బ్రాహ్మణజాతి విద్యాప్రధానమైనదిగాన
వారు వేదవేదాంగాది విద్యలను తప్పక నేర్వవలెను. అందు
కై యెనిమిదవయేటనే విప్రబాలకున కుపనయనము జేయ
వలెనని శ్రుతి తెల్పుచున్నది. ఉపనయనమైన పిమ్మట నీ
బాలున కెవరు వేదవేదాంగముల నుపదేశించునో అతడే
ఆచార్యుడని పిలువబడును. "ఎవరు శిష్యున కుపనయనము

"ఉపనీయ చ యశ్శిష్యం వేదమధ్యాపయేద్ద్విజః।
సాఙ్గఞ్చ సరహస్యఞ్చ తమాచార్యం ప్రచక్షతే॥
ఇతి మనువచనాత్. ఏతేన వైష్ణవవైఖానస రథకారాదీనాం
యదుపపదఘూచార్య ఇతి తదవ్యుత్పన్నమేవేతి సిద్ధమ్.

78. చరేరాఙి చాగురావితి గురో హ్యాచార్యశబ్దో
భవతి వ్యుత్పన్నః. గురుశ్చ యద్యపి—
"గుశబ్దస్త్వన్ధకారే స్యాద్రుశబ్దస్తన్నిరోధకః।
అన్ధకారనిరోధిత్వాద్గురు రిత్యభిధీయతే"॥
ఇత్యధ్యాత్మవిద్యోపదేష్టైవ గురుః, తథాపి—

---

చేసి వేదవేదాంగములను రహస్యసహితముగ నుపదేశించువా
రో అతడాచార్యు" డని మనుస్మృతి తెల్పుచున్నది. ఇట్లుండ
వైష్ణవులు వైఖానసులు విశ్వబ్రాహ్మణులు మున్నగువారు
'ఆచార్య' పదమును పేరుతో జేర్చి వాడుకొనుచుండుట నిర
ర్థకము.

78. ఆఙ్పూర్వకమగు 'చర' ధాతువునుండి 'గురు'
వను నర్థముం డాచార్య శబ్దము పుట్టినది. 'గు' అనగా అజ్ఞా
నాంధకారము "రు"అనగా నివారించువాడు గురువని చెప్ప
బడును ఈయర్థము వేదాంత విద్యోపదేశ మొనర్చువానికి
మాత్రమే చెల్లును. ఐనను శాస్త్రమీక్రింది యైదుగురిని
గురువులుగా బరిగణించెను. 1 కన్నతండ్రి 2 ఉపనయనము
చేసినవాడు, 3 విద్యనేర్పినవాడు, 4 కన్యనొసంగినమామ

"జనితా చోపనేతా చ యశ్చవిద్యోపదేశకః ।
శ్వశురశ్చాగ్రజో భ్రాతా పఞ్చైతే గురవఃస్మృతాః"

ఇతి వచనా ద్విద్యాప్రదాతా గురుః.

79. య ఏవం బ్రాహ్మణేన విధివదూఢాయాం బ్రాహ్మణ్యాముత్పన్న ఉపనీతశ్చ భూత్వా వేదవేదాఙ్గాదివిద్యా అభ్యస్య గృహస్థాశ్రమం స్వీకృత్యాస్వీకృత్య వా సన్న్యస్య శ్రవణమననాదికం కృత్వా ప్రత్యగభిన్నం బ్రహ్మ సాక్షాత్కరోతి స ఉచ్యతే బ్రాహ్మణ ఇతి—

---

5 పెద్దఅన్నగారు. వీరందఱు గురువులేయని చెప్పుటవలన సామాన్యవిద్య బోధించినవాడును గురువని గ్రహింపవలెను.

79. బ్రాహ్మణశబ్దమునకు సంపూర్ణముగ నధికారి యెవ్వడన—శాస్త్రవిధిననుసరించి వివాహమాడి బ్రాహ్మణ దంపతులకు జనించి, ఉపనయన సంస్కారము బడసి వేద వేదాంగాది విద్యల నభ్యసించి గృహస్థాశ్రమము స్వీకరించి క్రమముగగాని, ఎకాయెకి బ్రహ్మచర్యము నుండియేగాని సన్న్యాసాశ్రమము స్వీకరించి శ్రవణమననాదులొనర్చి ప్రత్యగభిన్న బ్రహ్మసాక్షాత్కారము బడయునో—అతడే బ్రాహ్మణశబ్దవాచ్యుడు. బ్రాహ్మణుడగుటకు బూర్వము రెండంతస్థులను దాటవలెనని శాస్త్రము నుడువుచున్నది. ఎట్లన— బ్రాహ్మణ దంపతులకు జనించినను పుట్టుక మాత్రమున బ్రాహ్మణుడు కాజాలడు. ఉపనయన సంస్కారము జరుగు

"జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః।
వేదపాఠేన విప్రస్స్యాద్బ్రహ్మజ్ఞానేన బ్రాహ్మణః" ॥
ఇతి వచనాత్.

80. అన్యే తు బ్రాహ్మణబ్రువా ఏవ, తేషా మేవ దశాహమాశౌచం విహితమ్. "నామధారకవిప్రస్య దశాహం సూతకం చరే" దితి. బ్రాహ్మణస్య తు నాశౌచం నిత్యశుద్ధ బుద్ధముక్త బ్రహ్మభూతత్వాత్తస్య. "బ్రహ్మ వి

---

వఱకు శూద్రునితో సమానుడై యుండును. బ్రాహ్మణునకు విధింపబడిన విశేష శౌచక్రియ లపుడు వర్తింపవు. ఉపనయన మటగుతో ద్విజత్వము ప్రాప్తించును. ద్వి = రెండవ, జ = జన్మము పొందును. ఉపనయనము రెండవజన్మవంటిదియని యర్థము. పిమ్మట వేదాభ్యాసముచేసిన విప్రత్వము వచ్చును. అటుపై శ్రవణమననాదులచే బ్రహ్మజ్ఞానము బడసి బ్రాహ్మణుడగునని "జన్మనాజాయతే" యను స్మృతివాక్యము తెల్పుచున్నది.

80. ఇవ్విధముగ బ్రాహ్మణత్వముపొందనివారు బ్రాహ్మణబ్రువులు అనగా నికృష్ట బ్రాహ్మణులని యర్థము. వీరికే 10 రాత్రుల యాశౌచమును శాస్త్రము విధించెను. సరియైన బ్రాహ్మణున కాశౌచమేలేదు. ఏలయన— అతడు నిత్య శుద్ధ బుద్ధ ముక్తస్వరూపమగు బ్రహ్మాత్మభావము పొంది యుండును. బ్రహ్మవేత్తయైనవాడు బ్రహ్మమే యని శ్రుతి

ద్బ్రహ్మైవ భవ” తీతి శ్రుతేః.

అస్య మరణమేవ నాస్తీతి కథం సూతకవిధిః? ప్రాణోత్క్రమణం హి మరణశబ్దార్థః— “మృఙ్ ప్రాణత్యాగ” ఇత్యనుశాసనాత్. తత్త్వవిదశ్చ ప్రాణోత్క్రమణం నాస్తి— “తత్త్వవిదః ప్రాణా నోత్క్రామన్తి అత్రైవ సమవలీయన్తే” ఇతి శ్రుతేః.

81. నాపి బ్రాహ్మణస్యాస్య నామధారకస్యాపి ప్రమరణప్రయుక్తమాశౌచం దేహేన సహ సంబన్ధరహితస్య తస్య దేహానుబన్ధిభిస్సహ సంబన్ధాయోగాత్.

---

వక్కాణించుచున్నది గాన నట్టి బ్రహ్మస్వరూపున కాశౌచ మెక్కడిది?

బ్రహ్మవేత్తకు మరణమే లేనప్పు డాశౌచవిధి యెట్లు వర్తించును? మృఙ్ అను ధాతువునుండి పుట్టిన మరణ శబ్దమునకు ప్రాణోత్క్రమణమని యర్థము. ఉత్క్రమణమన వెగసిపోవుట. తత్త్వవేత్తయొక్క ప్రాణము లెగసిపోవనియు ఇచటనే పంచభూతములలో లీనమైపోవుననియు శ్రుతి తెల్పుచున్నది. అతనికి పునర్జన్మము లేదుగదా.

81. బ్రహ్మవేత్తయైన బ్రాహ్మణుడు స్వయముగ పరిశుద్ధుడైనను అతనిసంబంధికులగు బ్రాహ్మణబంధువులు మరణించినప్పుడు తన్మూలముగ నాశౌచము సంక్రమింపదా? యనిన నదియు లేదు. అతనికి దేహసంబంధమే లేనప్పుడు దేహమునకు సంబంధించిన యితరుల సంబంధమైనయాశౌచ మెట్లుపొసగును.

83. కిఞ్చ యస్య సన్ధ్యావన్దనాదిక్రియాస్సన్తితస్య సత్యాశౌచే క్రియాలోపః. తస్మిన్నివృత్తే పునః క్రియాసద్భావ ఇతి భేదో భవతి. అస్య చ బ్రాహ్మణస్య క్రియా ఏవ న సన్తి-

శ్లో॥ హృదాకాశే చిదాదిత్యస్సదా భాసతి భాసతే।
నోదేతి నాస్తమేత్యేవ కథం సన్ధ్యాముపాస్మహే॥

ఇతి శ్రుతేః. సర్వాణ్యపి కర్మాణి సన్న్యస్తవాన్ ఖల్వయమ్.

83. కిఞ్చ— "మృతా మోహమయీ మాతా జాతో బోధమయస్సుతః। సూతకద్వయసం

---

82. మఱియు నెవనికి సంధ్యావందనాది కర్మలుగలవో ఆతని కాశౌచము వచ్చినపు డాకర్మలు లోపించుచున్నవి యా శౌచము వెళ్ళగనే మఱల నాయాకర్మలు వచ్చుచున్నవియు భేదముండును, బ్రహ్మవేత్త కెట్టివిధములగు కర్మలు లేవు,

"హృదయాకాశమున జ్ఞానభానుడు సర్వకాలసర్వావస్థలయందును ప్రకాశించుచు నేయున్నాడు. ఆతనికి ఉదయాస్తమానములులేవు. ఇక సంధ్యావందన మెట్లు చేయగలను?" అని బ్రహ్మవేత్తల యనుభవమును శ్రుతి తెల్పుచున్నది. (సూర్యోదయముగువారికున్నది సంధ్య — అస్తమయమును జూచిన సాయం సంధ్య, ఈ రెండును లేకున్న సంధ్యయే లేదు.) బ్రహ్మవేత్త సర్వకర్మలను సన్యసించి యుండునుగదా ?

83. తత్త్వవేత్తకు కర్మలులేవని శాస్త్రము మఱియొక రీతిగా తెల్పుచున్నది. "అజ్ఞానరూపమగు తల్లి మరణించెను,

ప్రాప్తే కథం సన్ధ్యాముపాస్మహే ॥
ఇతి నష్టమోహస్య జాతబోధస్య చాస్యన కర్మాధికార ఇత్యాస్తామ్.

84 ఏతావతా గ్రన్థసన్దర్భేణ విద్యయైవ బ్రాహ్మణ్యసిద్ధిరితి దర్శితమ్ "యావతీర్వై దేవతాస్తాస్సర్వా వేదవిది బ్రాహ్మణే వస" న్తీతి శ్రుతేర్వేదవిద్బ్రాహ్మణస్సర్వదేవమయశ్చ. విద్యయైవ బ్రహ్మలోకావాప్తిశ్చ. కిమ్బహునా యత్కేవలయా కర్మసహితయా వా యయా కయాపి విద్య

---

జ్ఞానస్వరూపుడగు పుత్రుడుదయించెను. ఇట్లు మృతాశౌచ జాతాశౌచము లావరించి యుండ సంధ్యావందనము జేయుటెట్లు? అని బ్రహ్మవేత్తల వాక్యము కనబడుచున్నది. అజ్ఞానము నశించి జ్ఞానోదయమైనతత్త్వదర్శికి కర్మాధికారమే లేదు.

84. ఇంతదనుక చేసిన విమర్శనముచే బ్రాహ్మణత్వము సిద్ధించుటకు విద్యయే కారణమని నిరూపింప బడినది. "బ్రహ్మాండగోళమున నెందఱు దేవతలు గలరో—వారందఱు వేదవేత్తయైన బ్రాహ్మణుని శరీరమున నివసించుచుందు" రని వేదము బోధించుచున్నదిగాన వేదవిద్యగలబ్రాహ్మణుడు సర్వదేవతా స్వరూపుడు. బ్రహ్మలోకప్రాప్తియు విద్యవలననే. వేయేల? కేవలమువిద్యచేగాని, కర్మసహితముగు నెద్దియేనొక విద్యచే గాని లభింపనివస్తువులేనే లేదు. ఒకవేళయుండిననది కుందేటి కొమ్మువలె నసత్పదార్థమైయుండును. కావున మానవునకు

యా, నాధిగమ్యతే తచ్చశశృంగవదసదేవ. తస్మాత్సర్వేష్ట సాధనం విద్యా. సర్వానిష్టనివారణఞ్చ. పాపినాం నరకాది ప్రాప్తిం శాస్త్రాద్గురూపదేశాద్వా విదిత్వా హి లోకః పాపాన్నివర్తతే. కృతఞ్చ పాపం ప్రాయశ్చిత్తేన నాశయతి. తస్మాద్యథాధికారం సర్వైరభ్యసనీయైవ విద్యేతి సజ్క్షేపః.

ఇతి బెల్లంకొండోప నామక
రామకవికృతః విద్యార్థవిద్యోతః
శ్రీ హయగ్రీవార్పణమస్తు.
(పరీధావి చైత్ర శు ౬)

---

సకలాభీష్టముల నెరవేర్చునది విద్య. సర్వానిష్టముల నడబాపునదియు విద్యయే. పాపమొనర్చిన నరకము సంభవించునని శాస్త్రమువలనగాని గురువువలనగాని తెలిసికొని కదా పాపమునుండితొలగుట. చేసినపాపమునుగూడ ప్రాయశ్చిత్తము చేసి తొలగించుకొనవచ్చును. ఇదియంతయు విద్యయుండినపుడే సాధ్యమగును. కావున తమ తమ యధికారమునకు తగినట్లుండియును విద్య నభ్యసింపవలెను.

ఇది శ్రీ బెల్లంకొండ రామకవి ప్రణీతమైన
విద్యార్థవిద్యోతము శ్రీ హయగ్రీవార్పణము.

ఆంధ్రీకర్త:- ధర్మపురి శేషగిరిశర్మ.
సంస్కృతపండితుడు
మునిసిపల్ హైస్కూలు—నరసరావుపేట

12-10-1951